
TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

The Voice of Telangana

సంపుటి: 15 సంచిక:187 ఎడిటర్: జేరిపోతుల సంపత్ కరీంనగర్ ,హైదరాబాద్ బుధవారం 27-08-2025



# పూజకు వేళాయె

కొత్తగూడెం ( తెలంగాణ వాణి)

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రమైన కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో వినాయక మండపాలు సర్వం సిద్ధమయ్యాయి. కార్పొరేషన్ పరిధిలో 57 డివిజన్ల లోను ఔత్సాహిక భక్తులు ప్రత్యేక మండపాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఆయా మండపాలను భక్తులు మండప నిర్వహకులు మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. వినాయక చవితి సందర్భంగా మండప నిర్వాహకులు పట్టణ ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాటు చేశారు. ఆయా మండపాల్లో నిర్వాహకులు భారీ విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగింది. భక్తులు కోరిన వెంటనే ఆయా ప్రాంతాల్లోని రాజకీయ నాయకులు, దైవభక్తి కలిగిన వ్యక్తులు విగ్రహాలను మండపాల్లో ఏర్పాటు చేసుకునేందుకు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను సహకరించారు.

- గణపతి పూజకు వేళాయరా
- సర్వం సిద్ధమైన వినాయక మండపాలు
- మామిడి తోరణాలతో అలంకరించిన మండపాలు
- పట్టణ వీధుల్లో వినాయక ధ్యేయంగా మట్టి విగ్రహాలు పంపిణీ

**గణపతి పూజకు అవసరమైన పత్రి విక్రయాలు**

వినాయక చవితి సందర్భంగా నిర్వహించనున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేందుకు ప్రత్యేక ఏర్పాటు చేసుకున్నారు. మండపాల్లోనూ, భక్తుల ఇళ్లలోనూ విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహించేందుకు అవసరమైన పత్రిని పట్టణానికి సమీపంలో గల గ్రామీణ ప్రాంతాల నుంచి అనేకమంది వ్యాపారులు మామిడాకులతో పాటు ఇతర రకాల ఆకులను వీధుల్లో విక్రయిస్తున్నారు. గత రెండు రోజులుగా విధులన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. అంతేగాక ఏర్పాటుచేసిన షాపుల్లో పూజా ద్రవ్యాలు లభిస్తున్నాయి. ప్రకృతిలో లభ్యమయ్యే ఆకులు అలమలతో విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే కోనంనేని సాంబశివరావు సూచన మేరకు పర్యావరణ శాఖ అధికారులు, కార్పొరేషన్ అధికారులు, ఇతర పర్యావరణ

2లో

## సాదాబైనామాల పరిష్కారానికి దారి

# భూ భారతి

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**




హైదరాబాద్ (తెలంగాణ వాణి)

భూ భారతి చట్టం ద్వారా సాదాబైనామాల దరఖాస్తులకు పరిష్కారం చూపిస్తామని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. వీటిపై ఉన్న స్టేను రాష్ట్ర హైకోర్టు మంగళవారం తొలగించిందని, ఈ తీర్పు లక్షలాది మంది పేద ప్రజల కలలను సాకారం చేస్తుందన్నారు. సాదాబైనామాల విషయంలో గత ప్రభుత్వం పేద ప్రజలను నమ్మించి మోసం చేసిందన్నారు. ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించారని, కానీ ఆర్వోఆర్ 2020 చట్టంలో ఈ దరఖాస్తుల పరిష్కారానికి మార్గం చూపించలేదని విమర్శించారు.ఫలితంగా 9.26 లక్షల దరఖాస్తులు పరిష్కారం కాకుండా పోయాయని, దీనిపై కొంతమంది హైకోర్టును ఆశ్రయించారన్నారు. సాదాబైనామాల దరఖాస్తులను పరిష్కరించి పేదలకు న్యాయం చేయాలన్న ఆలోచనతో తమ ప్రభుత్వం నిరంతరం హైకోర్టులో కేసుకు ముగింపు లభించేలా కృషి చేసిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు ఈ సమస్యకు పరిష్కారం చూపించాలన్న సంకల్పంతో తమ ప్రభుత్వం భూభారతి చట్టంలో స్పష్టమైన నిబంధనలను పొందుపరిచిందన్నారు. సాదాబైనామాల దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని మంత్రి చెప్పారు.ఇప్పటికే ఇందుకు సంబంధించిన గ్రౌండ్ వర్క్ పూర్తి చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం అక్రమంగా తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ని సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బంగాళాఖాతంలో కలిపేశామని, దేశంలోని 18 రాష్ట్రాల్లో అధ్యయనం చేసి భూ భారతి -2025 చట్టాన్ని రూపొందించామన్నారు.ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపించే తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని అన్నారు.

## స్థానిక ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు




హైదరాబాద్ (తెలంగాణ వాణి)

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేసింది. అందులో భాగంగా మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ముందుగా నోటిపై చేయబడిన అన్ని గ్రామ పంచాయతీల్లో ఫొటోతో కూడిన ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని జిల్లా పంచాయతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ, ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది.అయితే ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఇక ఆ మరునాడే.. అంటే ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరిస్తామని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫొటో ఓటర్ల తుది జాబితాలను ప్రచురణ చేస్తారని ఎన్నికల సంఘం తెలిపింది

# శ్రీదేవి ఆస్తి వివాదం..

## మద్రాస్ హైకోర్టును ఆశ్రయించిన బోనీ కపూర్



ముంబయి (తెలంగాణ వాణి)

ప్రముఖ నిర్మాత బోనీ కపూర్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. తమ ఆస్తిని ఆక్రమించుకుని ఇబ్బందులకు గురిచేస్తున్నారని కోర్టుకు తెలిపారు. ఈ ఆస్తిని తన భార్య, దివంగత నటి శ్రీదేవి 1988లో చెన్నైలోని ఈస్ట్ కోస్ట్ రోడ్డులో కొనుగోలు చేసినట్లు న్యాయమూర్తి దృష్టికి తీసుకువచ్చారు. వారు చట్టవిరుద్ధంగా హక్కులను సొంతం చేసుకున్నారని ఆరోపించారు. ఆమె ఎంతో కష్టపడి ఆ స్థిరాస్తిని కొనుగోలు చేసిందని ఈ విషయంలో తమకు న్యాయం చేయాలంటూ మద్రాసు హైకోర్టులో పిటిషన్ వేశారు. దాని వివరాలను కోర్టుకు వివరించారు. 1988 ఏప్రిల్‌లో శ్రీదేవి మద్రాసులో ఎంసీ సంబంద మొదలియార్ అనే వ్యక్తి వద్ద స్థిరాస్తిని కొనుగోలు చేశారు. దానికి సంబంధించిన పత్రాలన్నీ పరిశీలించిన తర్వాతే ఆమె దాన్ని కొనుగోలు చేసినట్లు బోనీ కపూర్ తెలిపారు. అతడికి ముగ్గురు కుమారులు, ఇద్దరు కూతుర్లు ఉన్నారని, వారందరి దగ్గర వారసత్వ ధ్రువీకరణ పత్రాన్ని పరిశీలించిన తర్వాతనే శ్రీదేవి ఈ ఆస్తిని సొంతం చేసుకున్నట్లు బోనీ కపూర్ వెల్లడించారు. అయితే, ఎంసీ సంబంద మొదలియార్ రెండో భార్య కుమారులు ఈ ఆస్తిలో వారికి వాటా ఉందంటూ తహశీల్దార్ కార్యాలయంలో అప్పీల్ చేశారన్నారు. ప్రభుత్వ అధికారుల నిర్ణయంతో తాజాగా చట్టవిరుద్ధంగా దీని హక్కులను సొంతం చేసుకున్నారని బోనీ కపూర్ హైకోర్టులో కేసు వేశారు. మోసపూరితమైన పత్రాలను రద్దు చేసి తమకు న్యాయం చేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. తన భార్య బతికి ఉండగానే మొదలియార్ రెండో వివాహం చేసుకున్నారన్న విషయాన్నీ బోనీ కపూర్ ప్రస్తావించారు. విచారించిన జస్టిస్ ఆనంద్ వెంకటేశ్ నాలుగు వారాల్లోగా దీనిపై నిర్ణయం తీసుకోవాలని.. ధ్రువీకరణ పత్రం ఇచ్చిన తాంబరం తాలూకా తహసీల్దార్‌ను ఆదేశించారు. 1996లో బోనీ కపూర్‌ను శ్రీదేవి వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. వీరికి ఇద్దరు పిల్లలు (జాన్వీ కపూర్, ఖుషి కపూర్). 2018లో శ్రీదేవి మరణించారు.



2లో

# రాష్ట్రపతి భవన్ ,రాజ్ భవన్ లను

## కేంద్రం తమ జేబు సంస్థగా మార్చుకుంది

### కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా

# విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ



వేములవాడ,ఆగష్టు 26 (తెలంగాణ వాణి) :

వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న వందలాది మంది విద్యార్థులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షుడు రెడ్డిబోయిన గోపి, నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి చెన్నమనేని వికాస్, బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాపరామకృష్ణ, పట్టణ బిజెపి అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల పేదరిక పరిస్థితులు నాకు బాగా తెలుసు. నేనూ ఒక పేద కుటుంబం నుంచి వచ్చినవాడినే. నా బాల్యంలో తిండి కూడా దొరకకుండా ఇబ్బందులు పడ్డాను," అని అన్నారు. పేదరిక నిర్మూలన కోసం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. "పేద విద్యార్థులు స్కూల్‌కు వెళ్లడానికి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ సైకిళ్లను పంపిణీ చేస్తున్నాం" అని వివరించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు.




## జర్నలిస్టుల హక్కుల సాధనకై కలిసికట్టుగా పోరాటం చేద్దాం

**- జిల్లా కార్యవర్గ సమావేశంలో అధ్యక్షులు లాయక్ పాషా**

గంభీరావుపేట,ఆగస్టు 26 (తెలంగాణ వాణి) :

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టీయూడబ్ల్యూజే హెచ్ 143, ఎలక్ట్రానిక్ మీడియా టెంజు రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యవర్గ సమావేశం గంభీరావుపేట మండలం నర్మాల లో మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జర్నలిస్టుల హక్కుల సాధింపు కోసం, సంక్షేమం సాధన, సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్టు సమాజం కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు. ప్రభుత్వం తరపున రావలసిన హెల్త్ కార్డులు ఇంతవరకు రాకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం స్పందించి జర్నలిస్టులకు వెంటనే హెల్త్ కార్డులను మంజూరు చేయాలన్నారు. అక్రెడిటేషన్ కార్డుల పొడగింపు విధానానికి స్వస్తి పలికి కొత్త కమిటీలను ఏర్పాటు చేసి నూతన కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## సింగరేణి, సిఎంపిఎఫ్ అధికారుల సమన్వయ, 3వ దశ ప్రయాస్ సమావేశం




కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)

సింగరేణి ఉద్యోగుల, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై సిఎంపిఎఫ్, సింగరేణి యాజమాన్యం అధికారులతో సమన్వయ, 3 వ దశ ప్రయాస్ సమావేశం మంగళవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించడం జరిగింది.

ఈ యొక్క సమన్వయ, 3 వ దశ ప్రయాస్ సమావేశంలో సి- కేర్స్ ద్వారా రీఫండ్/పెన్షన్ క్లెయిమ్‌లను తప్పులు లేకుండా సకాలంలో, దోష సమర్పించడం, సిఎంపిఓ ద్వారా సవరించిన పి పి ఓ వితంతు పెన్షన్ క్లెయిమ్ జారీ చేయబడని వారు మాన్యువల్ గా సమర్పిచాలని సూచించింది. అలాగే రిటర్న్ చేయబడిన క్లెయిమ్‌లను నిర్ణీత సమయంలోపు సమర్పిచాలని, డిసెంబర్, 2025 లోపు పదవీ విరమణ చేయబోయే సభ్యులకు సంబంధించి అనాక్సర్ - %×××% సమర్పిచాలని తెలిపారు. సి- కేర్స్ లో వి.వి స్టేట్‌మెంట్‌లు, పిఎస్ -5ని అప్‌లోడ్ చేయడం, సి- కేర్స్ లో కాంట్రాక్టర్ కార్మికుల ప్రధాన డేటాను ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు. సి- కేర్స్ సభ్యుల లాగిన్ గురించి ఉద్యోగులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. 1948 సిఎంపిఎఫ్ అండ్ ఇతర నిబంధనల చట్టం ప్రకారం కాంట్రాక్టర్ కార్మికులకు కూడా వర్తింపచేయడం వంటి అంశాలపై సుదీర్ఘముగా చర్చించారు. ఈ సమావేశంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ లు వంశీధర్ కుసుంభ, ఎం.కనకమ్మ, ఏజిఎం(ఎఫ్ అండ్ ఏ) హోన సుమలత, డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, ముకుంద సత్యనారాయణ, ఎస్.రమేశ్, జి.వి.మోహన్ రావు, వైవిఎల్ వరప్రసాద్, డిజిఎం(ఎఫ్%ఒ%ఏ) దామోదర్, సిఎంపిఎఫ్ ఆసిస్టంట్ కమిషనర్ పి.చిరంజీవి మరియు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## శౌర్య పథకం అందుకున్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కు శుభాకాంక్షలు.

**సునీల్ దత్ ను సత్కరించిన మొరిశెట్టి భవాని ప్రసాద్**



కొత్తగూడెం (తెలంగాణ వాణి)

ఖమ్మం పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న సునీల్ దత్ ను కొత్తగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త మొరిశెట్టి భవాని ప్రసాద్ పూలమాలవేసి పట్టు శాలువతో ఘనంగా సత్కరించారు. ఐపీఎస్ అధికారిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో ఎలాంటి రాగద్వేషాలకు తావు లేకుండా పట్టుదలతో విధులు నిర్వహించారు. ఇలాంటివి ఆయన సర్వీస్ లో ఎన్నో సంఘటనలు ఉన్న సందర్భాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం 2024 ఏడాదికి గాను శౌర్య పథకానికి ఎంపిక చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన శౌర్య పథకాన్ని రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ప్రస్తుతం ఖమ్మం పోలీస్ కమిషనర్ గా ఉన్న సునీల్ దత్ ను శౌర్య పథకం అందుకున్నందుకు భవాని ప్రసాద్ ఆయన తనయుడు శాలువాతో సత్కరించి సన్మానించారు.

# ప్రియుడుతో కలిసి హత్య కేసు

## వారిపై చర్యలు తీసుకోవాలని యస్.పి కి ఫిర్యాదు

**మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకుల డిమాండ్.**



మెదక్ : ఆగస్టు 26(తెలంగాణ వాణి ప్రతినిధి)

ప్రియుడుతో కలిసి ముందస్తు ప్రణాళిక ప్రకారం నా కొడుకును హత్య చేసిన కావ్య శ్రీ ఆమె ప్రియుడు అంబెం సాయిలు అలియాస్ వారి అనుచరులపై చర్యలు తీసుకొవాలని మెదక్ జిల్లా యస్.పి.కి ఫిర్యాదు చేయడం జరిగింది.శ్రీమతి జాకారం గోదావరి నా మూడవ కుమారుడు జాకరం ప్రకాష్ 29-12-2023 నాడు సుచిత్ర నుండి మోటర్ సైకిల్ పై హైదరబాద్ నుండి బయలుదేరాడు 7 : 00 గంటల సమయములో రామాయంపేట్ యన్.ఎచ్, 144 హైవే రోడ్ కె.సి.ఆర్,డబుల్ బెడ్ రూమ్ లకు దగ్గరగా గుర్తు తెలియని వాహనం డీకొట్టడంతో నా కుమారుడు చనిపోయాడని రామాయంపేట్ పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగింది. గత ఐదు సంవత్సరాల క్రితం గౌడ్ కులానికి చెందిన కావ్య శ్రీ అనే అమ్మాయితో పరిచయం కాస్త ప్రేమగా మారింది, వారిద్దరు సహజీవనం కొనసాగిస్తున్నారు. వీరిరువురికి అందాజ 3 సం, ల పాప ఉంది. ఆసమయంలోనే వారు నివాసము ఉంటున్న పెంటఖుర్ధు గ్రామానికి చెందిన అంబెం సాయిలు అలియాస్ సాయిలు తో గల అక్రమ సంబందం ఉండడంతో ఈ విషయమై గ్రామంలో మాట్లాడడం జరిగింది. కాని చాటు మాటున కావ్యశ్రీ అంబెం సాయిలుతో అక్రమ సంబందదానికి జాకరం ప్రకాష్ అడ్డు పడుతున్నాడని పదే పదే తగాదాలు జరగడంతో కావ్య శ్రీ ముందస్తు పథకం ప్రకారం జాకారం ప్రకాష్ ను తీసుకొని పని కొరకు హైదరాబాద్ లోని సుచిత్రా కు తీసుకువెళ్ళి పోయి కొంతకాలం అక్కడే ఉంటున్నారు. నా కుమారుని నమ్మించించి ఆ సమయంలోనే కావ్య శ్రీ, తన ప్రియుడైన అంబెం సాయిలు అతని అనుచరుడైన గంగ ప్రసాద్ తో కలిసి నా కుమారున్ని కిడ్ని ఇవ్వమని పదే పదే వెదింపులకు గురిచేస్తున్నారని నా కుమారుడు ఇంటికి వచ్చినప్పుడు నాతో చేప్పడం జరిగింది. నా కుమారుని మరణానికి కారకులైన కావ్యశ్రీ, గంగా ప్రసాద్ ల పై హత్య కేసు యస్.సి,యస్.టి, అట్రాసిటీ కేసు నమోదు చేసి న్యాయం చేయాలని 29.02.2024 నాడు రిజిస్టర్ పోస్ట్ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది. కాని నా ఫిర్యాదుపైగాని హత్యకు కారకులైన ముగ్గురిపై గాని ఏలాంటి చర్యలు తీసుకొనలేదు ముగ్గురి ఫోన్ డాటాను సేకరించి అలాగే కావ్య ప్రియుడి అన్న అంబెం శ్రీను కేసులన్ని మా మీధనే పెడుతున్నవు మా తమ్ముడు ఒక్కడే కారణమా ఇంక నలుగురు ఉన్నారు. అని అవేశపూర్వకంగ బెదిరిస్తు హత్యకు కారకులైన వారిని తక్షణమే అదుపులోకి తీసుకొని విచారించి మర్డర్ కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో వీరిని విచారించాలని బాధితుల పక్షాన ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ, జిల్లా కార్యనిర్వాక అస్తరుగళ్ల బాలరాజ్ మాదిగ,ఘనపురం మండల అధ్యక్షులు సంజీవులు,సీనియర్ నాయకులు కొమ్ముశేకులు, మెదక్ పట్టణ నాయకులు ప్రభాకర్, సాయిలు,మధు, దళిత సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

# పూజకు వేళాయే

మొదటిపేజీ తరువాయి

ప్రేమికులు భక్తులకు మట్టి విగ్రహాలను చేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి యాజమాన్యం కూడా కార్మిక వర్గానికి, ఉద్యోగులకు మట్టి విగ్రహం పంపిణీ చేయడం జరుగుతుంది. కార్మిక వాడల్లో కూడా మట్టి విగ్రహాలతోనే పూజా కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సంబంధిత శాఖల అధికారులు సూచనలు చేస్తున్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ నుంచి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా భక్తులకు మట్టి విగ్రహాలను అందించారు.

**ఈనెల 27 నుండి సెప్టెంబర్ ఆరో తేదీ వరకు**

దేవాదాయ ధర్మాదాయ శాఖ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం పట్టణంఅండ్ మండలంలో వేంచేసిన శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామివారి దేవస్థానం నందు ఈనెల 27నుండి సెప్టెంబర్ 6.వ తేదీ వరకు 11 రోజులు జరుపబడు శ్రీ గణపతి నవరాత్ర బ్రహ్మోత్సవములు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. సందర్భముగా 27వ తేదీ ఉదయం.09:30 నిమిషాలకు కలశస్థాపన ను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వారిచే ప్రారంభించడం జరుగుతుంది. కావున ఇట్టి కార్యక్రమములో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించి, తీర్ధ ప్రసాదములు స్వీకరించగలరని ఆ దేవాలయ ఈవో రజిని కుమారి కోరారు. కమీషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆదేశాల మేరకు పొల్యూషన్ బోర్డ్ వారి సహకారంతో దేవాలయంలో, ఎస్ ఆర్ కె టి స్కూల్, వివేకానంద విద్యాలయం విద్యార్థుల చేత మట్టి వినాయకులు పంపిణీ జరిగింది.



# రాష్ట్రపతి భవన్ ,రాజ్ భవన్ లను కేంద్రం తమ జేబు సంస్థగా మార్చుకుంది

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్ (తెలంగాణ వాణి)

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగంలో 42 శాతం రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం పెంచకుండా కేంద్ర ప్రభుత్వమే అడుగడుగునా అడ్డుకుంటుందని, రాష్ట్రపతి భవన్ ను, గవర్నర్ భవన్ ను బీజేపీ ప్రభుత్వం తమ జేబు సంస్థగా మార్చుకుంటుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. మంగళవారం హైదరాబాదులోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరై మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించి, కేంద్ర ప్రభుత్వానికి పంపించి ఐదు నెలలు అవుతున్నప్పటికీ నేటి వరకు ఆ బిల్లును ఆమోదించకుండా కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల పెంపును అడుగడుగున అడ్డుకుంటుందని ఆయన ఆరోపించారు.రాష్ట్రపతి, గవర్నర్ లను స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం తమ రాజకీయ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, బీసీ రిజర్వేషన్ల బిల్లుకు మోక్షం కల్పించకుండా బీజేపీ తన బీసీ వ్యతిరేక వైఖరితో అడ్డుకుంటుందని విమర్శించారు. నాటి మండల్ నుండి నేటి బీసీ బిల్లు వరకు బీజేపీ బీసీలను మోసం చేస్తునే ఉందన్నారు. బీజేపీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను ఆమోదించకపోతే అతి తొందరలోనే బీహార్ రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కూటమికి బీసీలే తగిన బుద్ధి చెబుతారని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై ఉద్యమం, భవిష్యత్ కార్యాచరణ ప్రకటించడానికి ఈనెల 28%అ% న హైదరాబాద్ లో బీసీ సంఘాల విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తామని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాసు ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మ, సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్, బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఈడిగి శ్రీనివాస్ గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గూడూరు భాస్కర్ మేరు, అనిల్, జాజుల భాస్కర్ గౌడ్, మధు పాల్గొన్నారు.



# యువత సేవా భావం అలవర్చుకోవాలి..

### ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్..

రాయికల్:ఆగస్టు 26(తెలంగాణ వాణి):

రాయికల్ పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో మంగళ వారం రోజున నిరుద్యోగ యువతకు జిఎంఆర్ వరలక్ష్మి,ప్రతిమ ఫౌండేషన్ సంయుక్తంగా అందిస్తున్న ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, టైలరింగ్, హెూం ఎయిడ్ హెల్త్ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతీ, యువకులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరుద్యోగ యువత కోసం మహారాష్ట్ర మాజీ గవర్నర్ చేన్నమనేని విద్యాసాగర్ రావు,జిఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆశయాలతో స్థాపించిన ఈ భవనంలో జిఎంఆర్ వరలక్ష్మి,ప్రతిమ ఫౌండేషన్ సేవలు అమోఘం అని కొనియాడారు.పలు కోర్సుల్లో శిక్షణ పొందిన నిరుద్యోగ యువత,స్వయం ఉపాధి కోర్సులతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని,నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. హెూం ఎయిడ్ హెల్త్ కోర్స్ యువతులు సేవాభావాన్ని అలవర్చుకుంటూ ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ ఇంచార్జ్ ఏ.ఎం.రాజురెడ్డి,జిఎంఆర్ ఫౌండేషన్ ప్రోగ్రాం అధికారి సాయి శ్రీనివాస్, ప్రిన్సిపల్ మహేష్,ప్రతిమ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ గీతారెడ్డి,ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి,జిఎంఆర్ సిబ్బంది ప్రమోద్,నాగేంధర్,చిరంజీవి,కృష్ణవేణి,వనిత, ఏఎంసి చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, స్థానిక నాయకులు, యువతీ,యువకులకు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

### -కామినేని హాస్పిటల్ యాజమాన్యం



నాంపల్లి: ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి)

నాంపల్లి మండలం ముష్టిపల్లి గ్రామంలో కామినేని హాస్పిటల్ ఎల్ బి నగర్ యాజమాన్యం ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు ఆరోగ్య సమస్యలు ఉన్నవారికీ బి పి మరియు షుగర్ పరీక్షలు డా. క్రితి మరియు డా.ముస్కాన్ బేగం పర్యవేక్షణలో నిర్వహించి ఉచిత మందులు సరఫరా చేశారు. అలాగే కంటికి సంబంధించిన సమస్యలను కంటి నిపుణులు పున్న సుధాకర్ పరీక్షించి అవసరం ఉన్న వారికి కళ్ళ అద్దాలు ఇచ్చారు సుమారుగా 120 మంది ఈ శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు ఈ కార్యక్రమంలో కామినేని యాజమాన్యం కోట్ల దేవేందర్,హరీష్,గుండాల అంజయ్య,గండు నాగేంద్ర బాబు, కృష్ణయ్య ,నల్లగంటి భీమయ్య,లక్ష్మయ్య,చిలకమరి రాములు,కుందరపు రాములు,యాదయ్య గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు

# చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారినైనాఉపేక్షించేది లేదు

### యాదగిరిగుట్ట రూరల్,సీఐ శంకర్



రాజపేట ఆగస్టు: 26(తెలంగాణ వాణి విలేకరి)

రాజాపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో పర్మిషన్ తీసుకుని చాటు ప్రదేశాలను అక్రమంగా ఇసుక డంప్ ఏర్పాటు చేసి ఇక్కడినుండి ఇతర ప్రాంతాలకు చేరవేస్తూ అధికారులను బెదిరిస్తూ పోలీసులకు సహకరించని వారిని చట్టాన్ని అతిక్రమించిన ఎంతటి వారైనా ఊరుకునే ప్రసక్తి లేదని వారి పైన రౌడీషీటర్ ఓపెన్ చేస్తాం అని యాదగిరిగుట్ట రూరల్ సీఐ ఎం శంకర్ విలేకరుల సమావేశంలో ఇసుక మాఫియా పై ఉక్కు పాదం మోపనున్నట్లు హెచ్చరించాడు. పెండ్లి పోలీస్ అంటే చట్టానికి లోబడి గౌరవించే వారికి మాత్రమే నని చట్టాన్ని అధిగమించే వారికి పోలీస్ ట్రీట్మెంట్ లా చేస్తామని మాట్లాడారు. ఇసుక ట్రాక్టర్లు పర్మిషన్ నుండి 10 గంటల నుండ సాయంత్రం ఐదు గంటల లోపు నడిపే ట్రాక్టర్లను మాత్రమే వదిలేస్తామని మిగతా సమయంలో నడిపిన ట్రాక్టర్లను తప్పకుండా వాటిపై యాక్షన్ తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా గ్రామాలలో వినాయకుని మండపాలను నిర్మించేవారు ఎవరైనా తప్పకుండా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని మండపాల దగ్గర తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మండపాలకు సంబంధించిన కరెంటును వైర్లను తగిలించకుండా ట్రైనింగ్ అయిన ఎలక్ట్రిషన్ తో మాత్రమే కరెంటు పనులు కల్పించుకోవాలని మండపాల దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలని వినాయకుని నిమజ్జన కార్యక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లో డీ జెలు ఉపయోగించరాదని వాటికి ఎలాంటి అనుమతి లేదని సాంప్రదాయ పద్ధతిలో బ్యాండ్ గాని భజన చేసుకుంటూ గాని మాత్రమే తీసుకెళ్లాలని అక్కడ వేసే పాటలు భక్తి పాటలు మాత్రమే వేయాలని సీఐ శంకర్ మాట్లాడారు.

# గణేష్ నవరాత్రులకు తగిన వసతులు కల్పించాలని వినతి



రాయికల్: ఆగస్టు 26(తెలంగాణ వాణి):

గణేష్ నవరాత్రి ఉత్సవాలకు వసతులను కల్పించాలని నిమజ్జనం రోజులలో ఇబ్బందులకు గురికాకుండా రోడ్డుపైన ఉన్న గుంతలను పూడ్చాలని మరియు రాత్రి వేళలో నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఫోకస్ లైట్లను ఏర్పాటు చేసి మున్సిపల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని త్రాగునీటి వసతి తదితర ఏర్పాట్లను చేసి అవాంతర సంఘటన జరగకుండా భద్రతను పెంచాలని భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రాన్ని అందజేశారు.పట్టణ శాఖ అధ్యక్షుడు కుర్మ మల్లారెడ్డి మాట్లాడుతూ రాత్రివేళ నిమజ్జన సమయంలో వినాయక నిర్వాహకులకు చెట్లు అడ్డుపడకుండా లైట్లను అమర్చి గుంతలను పూడ్చేలా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి లు కునరపు భూమేశ్, బన్న సంజీవ్, ఉపాధ్యక్షుడు తోపారపు ఆశన్న,కడార్ల శ్రీనివాస్,సింగని సతీష్ ఎల్లగౌడ్,పట్టణ నాయకులు బోడుగం శ్రీకాంత్ రెడ్డి,సామల సతీష్,సురేందర్,గాజేంగి అశోక్,బూత్ అద్యక్షులు భీమలింగం,రవితేజ,గోపి, ప్రవీణ్ ,బుర్ల గోపి,శంకర్,గంగ రాజం,దాసరి రవి కుమార్,దాసరి సంతోష్,మల్లేశం,రాజేశం,వేముల లక్ష్మికాంతం,పట్టణ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక ప్రతిమల తయారీ

### పాఠశాల కరస్పాండెంట్ చంద్రకాంత్ గౌడ్,



సంగారెడ్డి,కంగ్టి,ఆగస్ట్ 26,( తెలంగాణ వాణి ప్రతినిధి )

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలో మంగళవారం లిటిల్ స్టార్ పాఠశాలలో విద్యార్థులు 108 మట్టి వినాయక ప్రతిమలను తయారుచేసి ప్రతిమలను వితరీకరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి సమాజంలో కాలుష్యం పెచ్చుమీరడంతో కాలుష్య విరహిత సమాజాన్ని నిర్మించాలన్న సదుద్దేశంతో మట్టి వినాయక ప్రతిమలను మాత్రమే పూజించాలని అన్నారు.ఇప్పటినుంచి కెమికల్ తో కూడిన వినాయక ప్రతిమలు వాడడం వల్ల జల కాలుష్యం ఏర్పడుతుందని అన్నారు.జల కాలుష్యాన్ని నిర్మూలించడానికై మా పాఠశాల విద్యార్థులు మట్టి వినాయక ప్రతిమలను చూడ ముచ్చటైన మట్టి ప్రతిమలను తయారు చేయడం జరిగిందని అన్నారు.ఇ కాలంలో కాలుష్యాన్ని నివారించడానికి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన పరిచి ప్రోత్సహించడంతో మట్టి గణపతులను వివిధ స్వరూపాలను ఆకర్షణీయంగా తయారు చేయడం జరిగిందని అన్నారు. మట్టి గణపతి తయారీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముగ్గురికి పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఐసీఐ రీజియన్17 వ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్,తగిన ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం చంద్రకాంత్ గౌడ్,హేమలత,నరేష్, సుధీర్,అనిల్, ప్రశాంత్,రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## న్యాయవాది పై దాడికి నిరసనగా విధులు భాహిష్కరించిన :ఖేడ్ బార్ అసోసియేషన్

సంగారెడ్డి :నారాయణఖేడ్ ఆగస్టు 26 ( తెలంగాణ వాణి)



కూకట్పల్లి కోర్ట్ లో న్యాయవాది తన్నీరు శ్రీకాంత్ దాడికి నిరసనగా నారాయణఖేడ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాడికి నిరసనగా విధులు భాహిస్కరించి నిరసన తెలియజేసినారు బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుతు దుండగులను కఠినంగా శిక్షచించాలి అని వెంటనే అడ్వకేట్ ప్రొటెక్షన్ చట్టం తేవాలి అని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమం బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ నర్సింహా రావు పటేల్ సీనియర్ న్యాయవాదులు మారుతీ రెడ్డి లక్ష్మన్ రావు భగవాన్ రావు సుధాకర్ విష్ణు రాజు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి సందర్భంగా పర్యావరణాన్ని రక్షించండి



జహీరాబాద్/టౌన్: ఆగస్టు 26
(తెలంగాణ వాణి ప్రతినిధి)

మనం అందరం మట్టి వినాయక విగ్రహాన్ని కూర్చోనీ పెడదాం పర్యావరణ రక్షిద్దాం మహమ్మద్ ఇమ్రాన్ బీసీ మైనార్టీ సంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ మరియుజాగో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యవర్గ సభ్యులు,, మదినం శివకుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,, మా తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయాలకు కట్టుబడి కుల మతాలకతీతంగా వినాయక పండుగ జరుపుకుంటాం కొన్ని రాజకీయ పార్టీలు మాత్రం మతం పేరుతో చిచ్చు పెట్టాలని చూస్తున్నారు వారికి మేము ఒకటే సమాధానం చెబుతున్నాం మన తెలంగాణ సాంప్రదాయం ఒకటే అంతా ఒకటే వినాయకుడు అంటేనే మంచి పరిణామం అని అర్థం తెలంగాణ గ్రామ గ్రామాలలో కలిసిమెలిసి ఏదైనా కార్యక్రమం చేస్తే ఒక పండుగ వాతావరణంలా ఉంటుంది కాబట్టి అందరూ రాజకీయాలకు అతీతంగా రేపటి నుంచి గణనాథుని విగ్రహాలు మట్టి విగ్రహాలు తీసుకున్నట్లయితే అటు పర్యావరణాన్ని కాపాడినట్టు అవుతుంది మన తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరికీ మంచి జరగాలని ఆ వినాయకుని ఆశీస్సులతోటి అందరి జీవితాలలో వెలుగునింపాలని రాష్ట్ర ప్రజలు ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరడం జరిగింది.

# ఉప్పల్ ఎమ్మెల్యేనీ కలిసిన ఎన్ఆర్ఐ కాలనీవాసులు



కాప్రా ,తెలంగాణ వాణి , ఆగష్టు 26:

కాప్రా ఎన్ఆర్ఐ కాలనీవాసులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారి రెడ్డి అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ మేరకు ఎన్ఆర్ఐ కాలనీలో సిసి రోడ్లు పనులు పూర్తి చేశారు. దీంతో ఎన్ఆర్ఐ కాలనీకి చెందిన కాలనీవాసులు సంతోషంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నవీన్ గౌడ్, నంపాలి రవి, అంజయహ్, రమేష్ గౌడ్, శంకరైహ్, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్ రావు, లక్ష్మీనారాయణ, కృష్ణ కుమార్, డేవిడ్ , వాసు పాల్గొన్నారు.

# పాపన్నపేట పీహెచ్సీని తనిఖీ

### సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశం

మెదక్/పాపన్నపేట:ఆగస్టు26
(తెలంగాణ వాణి విలేకరి)



పాపన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్సీ) జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన హాజరు పట్టిక, ఓపీ రిజిస్టర్, మందుల స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి, ఆసుపత్రి నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ఆసుపత్రుల ప్రధాన లక్ష్యమని, ఇందుకోసం అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. సిబ్బంది సమయపాలన పాటించడంతో పాటు, రోగులతో మర్యాదగా వ్యవహరించి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండటానికి జ్వర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యాధికారి, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు



# మట్టి గణపతులనే పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం.

### విద్యార్థులకు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ పిలుపు.

పెద్దపల్లి: ఆగస్టు, 26(తెలంగాణ వాణి విలేకరి)

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో పర్యావరణ హిత మట్టి వినాయక విగ్రహాల తయారీ, ప్రదర్శన పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాల తయారీ విధానాన్ని తెలియపరిచినట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థులు స్వయంగా చేతులతో మట్టి వినాయకులను తయారుచేసి, ఆ ఆనందాన్ని అందరితో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల కంటే మట్టి విగ్రహాలు నీటిలో త్వరగా కరిగి, ప్రకృతిని కలుషితం చేయవు.నదులు, చెరువులు, జలాశయాలలో జీవించే చేపలు, జలజీవులపై హానికరమైన ప్రభావం ఉండదు. కరెస్పాండెంట్ అల్లెంకి రజనీ,శ్రీనివాస్ వినాయక చవితి విశిష్టతను వివరిస్తూ వినాయక చవితి అనేది మన ఆరంభ దేవుడైన శ్రీ వినాయకుని పుట్టిన రోజు. ఆయన్ని విఘ్ననాశకుడు, బుద్ధి ప్రదాత, శుభ కార్యాల ప్రారంభ కర్తగా భావిస్తారు. ఈ పండుగ ద్వారా పిల్లలలో సాంస్కృతిక ఆధ్యాత్మిక విలువలు పెంపొందించబడతాయన్నా.రువినాయకుని రూపం సృష్టిని, సహనం, విజ్ఞానం మరియు వినయాన్ని ప్రతిబింబిస్తుంది.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ప్రత్యక్ష క్రియాత్మక విజ్ఞానం, సృజనాత్మకత, కళా ప్రావీణ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణ, సంప్రదాయాల పరిరక్షణ గురించిన అవగాహన కలిగించబడింది. ఈ వినాయక చవితి పర్వదినాన్ని పర్యావరణాన్ని కాపాడుతూ, సంప్రదాయాలకు కట్టుబడి జరుపుకుందాం అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో పిల్లలు ఉత్సాహంగా మట్టి వినాయక విగ్రహాల తయారీలో పాల్గొనడం జరిగింది. అనంతరం విద్యార్థుల పోషకులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణపతులు వద్దు - మట్టి గణపతులే ముద్దు అనే సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## యూనివర్సల్ స్కూల్లో మట్టి గణపతి విగ్రహ వితరణ.

### కరస్పాండెంట్ ఎండి ఇస్మాయిల్.



పాలకుర్తి :ఆగస్టు,26 (తెలంగాణ వాణి విలేకరి )

పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండల్ గం శ్యామ్ దాస్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రముఖ పాఠశాల యూనివర్సల్ ఐఐటి, నీట్ హైస్కూల్లో మట్టి గణపతి విగ్రహ వితరణ. యూనివర్సల్ విద్యార్థులు 1 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు విద్యార్థులు మట్టి గణపతి విగ్రహాలు చేసి ఇచ్చారు.వారి ప్రతి తరగతికి ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు అందజేశారు.వందల సంఖ్యలో ఉన్న మట్టి గణపతి విగ్రహాలను స్థానికులకు, పరిసర గ్రామాల ప్రజలకు అందజేశారు.విద్యార్థులు అధిక సంఖ్యలో విగ్రహాలతో ర్యాలీ చేస్తూ మట్టి గణపతిని పూజిద్దాం అనే నినాదంతో ముందుకు కదిలారు దీని ద్వారా ప్రజలలో మంచి స్పందన కనిపించింది. తరగతి ప్రకారం బహుమతులు లే కాకుండా అందరిలో ది బెస్ట్ బహుమతులు ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అఫ్జల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు పిల్లలు చేపట్టిన అద్భుతమైన కార్యక్రమానికి హర్షం వ్యక్తం చేస్తూ మన సంస్కృతిలో భాగమైన పండగ ఉత్సవాలను సామూహికంగా జరుపుకోవడం ద్వారా దేశ సమైక్యత సాధించవచ్చు అని అన్నారు

## ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వద్దు మట్టి విగ్రహాలు ముద్దు



హుజురాబాద్: ఆగస్ట్ 26, (తెలంగాణ వాణి)

స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ (ఎస్.ఎఫ్.డి) హుజురాబాద్ శాఖ ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని, వినాయకుని మట్టి విగ్రహాలు తయారీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్డి స్టేట్ కో కన్వీనర్ సందీప్ మాట్లాడుతూ... పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను వాడకూడదని, మట్టి విగ్రహాలు మాత్రమే వాడాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల కలిగే అనర్థాలు వివరించారు. ఎస్ఎఫ్డి స్టేట్ కోకన్వీనర్ రావణవేణి రోహిత్ నేతాజీ మాట్లాడుతూ భారతీయ జీవన విధానం, హిందూ జీవన విధానం ప్రకృతి తో, ప్రకృతిలో మమేకమయ్యే ప్రకృతి హితముగా బ్రతికేటువంటి జీవన విధానం అని, వినాయక పూజలో వాడే 21 రకముల పత్రాలు అనేక ఔషధ గుణములు కలిగినటువంటివి అని వాటి యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి కొయ్యాల అంజి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోస్కుల అజయ్, నగర సంయుక్త కార్యదర్శిలు కిరణ్, అభి, వినయ్ నగర ఉపాధ్యక్షులు బన్నీ, రంజిత్, దేవేందర్. శ్రీశాంత్ చిన్న శివ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారుల తప్పిదంతో నామ్యతండాలో ఉద్రిక్తత

### నివాస ప్రాంతాలను పట్టా భూమిగా మార్చడంపై ప్రజల ఆగ్రహం.



బాలానగర్/ఆగస్టు26 (తెలంగాణ వాణి ప్రతినిది)

మహబూబ్నగర్ జిల్లా బాలానగర్ మండలం నామ్యతండాలో రెవెన్యూ అధికారుల తప్పిదం కారణంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గత 100 ఏళ్లకు పైగా నివాస గృహాలు ఉన్న భూమిని కొంతమంది వ్యక్తులు, స్థానిక రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై పట్టా భూమిగా మార్చుకున్నారని తండా ప్రజలు ఆరోపిస్తున్నారు.దీనిపై మంగళవారం తండా వాసులు బాలానగర్ తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డిని నిలదీశారు. గత రెండు సంవత్సరాలుగా ఈ విషయంపై కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా తమ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నివాస ప్రాంతంగా ఉన్న 5 ఎకరాల 17 గుంటల భూమిని పట్టా భూమిగా మార్చే హక్కు రెవెన్యూ అధికారులకు ఎవరిచ్చారని వారు ప్రశ్నించారు.

**అక్రమాలపై తీవ్ర ఆరోపణలు:**

ఆర్.ఐ. ఫీల్డ్లో పంచనామా చేసిన నివేదికను కూడా అధికారులు మాయం చేశారని తండా ప్రజలు మండిపడ్డారు. నివాస ప్రాంతాలు ఉన్నాయో లేదో స్వయంగా వెళ్లి పరిశీలించిన తర్వాతే రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉన్నప్పటికీ, అధికారులు వాటిని పట్టించుకోకుండా పాస్బుక్లు ఎలా జారీ చేశారని ప్రశ్నించారు. తహసీల్దార్ ఇలా గుడ్డిగా రిజిస్ట్రేషన్ చేయడం సిగ్గుచేటని ఆరోపించారు.తండాలో గొడవలకు, భయాందోళనలకు కారణమైన అధికారులు, ఈ అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకునే వరకు తమ పోరాటాన్ని విడిచిపెట్టబోమని హెచ్చరించారు. ఈ సమస్యపై తహసీల్దార్ స్పందిస్తూ, సమస్య పరిష్కారం కోసం ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లి ఆయన్ను కలవాలని సూచించారు.



తెలంగాణ వాణి
RNI NO.APTEL/2012/53127
తెలుగు దినపత్రిక The Voice of Telangana



## గర్భిణీ స్త్రీలు మానసిక ఒత్తిడికి గురి కావద్దు



భువనగిరి ఆగస్టు: 25(తెలంగాణ వాణి విలేకరి)

గర్భిణీ స్త్రీలు మానసిక ఒత్తిడికి దూరంగా ఉండాలని భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని రాంనగర్ లో అమ్మకు భరోసా కార్యక్రమంలో భువనగిరి తహసీల్దార్ అంజిరెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదటి కాన్పుకు సిద్ధంగా ఉన్న గర్భిణీ శరణ్య తో మాట్లాడారు. సమయానికి భోజనం చేయాలని, ఎలాంటి మానసిక ఒత్తిడికి గురి కావద్దద్దని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే "పోషకాహారం కిట్ "ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవానికి వెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి తహసీల్దార్ అంజిరెడ్డి ఏఎన్ఎమ్ ప్రేమలత ఆశావర్కర్ ఇందిర అంగన్వాడీ టీచర్ సరోజ రాంనగర్ కు చెందిన గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల అంచనాలు సిద్ధం చేయాలి



రాయికల్: ఆగస్టు 26(తెలంగాణ వాణి):

ప్రభుత్వ ఆదేశాల మేరకు గిరిజన గ్రామాలలో వివిధ అభివృద్ధి పనుల కొరకు అంచనాలను తయారు చేయడానికి జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జగన్నాథ్ పూర్ మరియు నాయకపు గూడెం గ్రామాలలో మంగళ వారం రోజున కలెక్టర్ బి సత్యప్రసాద్ పలు అభివృద్ధి పనుల కొరకు ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా జిల్లాలోని గిరిజన గ్రామాలు మరియు తండాలలో అవసరమైన పలు అభివృద్ధి పనులు సీసీ రోడ్లు,బీటీ రోడ్లు, డ్రైనేజీలు, పాఠశాల భవనాలు,అంగన్వాడీ సెంటర్లు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, కమ్యూనిటీ హాళు ,,వాటర్ ట్యాంకులు వంటి సౌకర్యాలను గుర్తించి అవసరమైన అంచనాలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గిరిజన అభివృద్ధి శాఖ అధికారి రాజ్‌కుమార్,డిపిఓ మదన్ మోహన్,పీఆర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు లక్మన్ రావు,ఎంపీడీవో చిరంజీవి, తహసిల్దార్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సాయి నగర్ కాలనీలోపొంగిపొర్లుతున్న డ్రైనేజీ



హైదరాబాద్ /శేరిలింగంపల్లి ఆగస్టు 26(తెలంగాణ వాణి విలేకరి)

జిహెచ్ఎంసి కి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు ,ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులతో పర్యటించిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ఎన్నో రోజుల నుండి పొంగిపొర్లుతున్న డ్రైనేజీ , అధ్వానంగా మారిన స్మశాన వాటిక వలన మేము అనేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తెలియజేసిన అధికారులు ,స్పందించకపోవడంతో సమస్య రోజురోజుకు తీవ్రంగా మారి దుర్గంధం వాసనతో ప్రజలు నానా ఇక్కట్లు పడుతున్న తరుణంలో స్థానిక కంటెస్టెడ్ కార్పోరేటర్ రాధాకృష్ణ పిలుపుమేరకు మంగళవారం సాయినగర్ లో పర్యటించి. బిజెపి కాంటెస్ట్ డ్ ఎమ్మెల్యే. రవి కుమార్ యాదవ్ పొంగిపొర్లుతున్న డ్రైనేజ్ వ్యవస్థను, రోడ్ల పరిస్థితిని సందర్శించి శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉప కమిషనర్ భూగర్భ డ్రైనేజీ అధికారులకు స్థానికంగా నెలకొన్న సమస్యలపై ఫిర్యాదు చేసి ఈ జటిలమైన సమస్యలను వెంటనే పరిష్కార విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరడం జరిగిందిఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాస్ , గోవర్ధన్ రెడ్డి ,రంజిత్, శివ యాదవ్, ఆనంద్, రాము, తదితరులు పాల్గొన్నారు

## ముత్తునూర్ లిఫ్ట్ సమస్యలపై మంత్రిని కలిసిన రైతులు

### సానుకూలంగా స్పందించిన మంత్రి అడ్లూరి



జగిత్యాల/వెల్గటూర్: ఆగస్టు 26(తెలంగాణ వాణి ప్రతినిధి)

మంగళవారం రోజున ధర్మపురి స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లురి లక్ష్మణ్ కుమార్ ను ముత్తునూరు లిఫ్ట్ చైర్మన్ గొల్ల రాయలింగు, వైస్ చైర్మన్ బిడారి భూమయ్య ముత్తునూర్, రాంనూర్ రెండు గ్రామాల రైతులు వారి వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, మాజీ ఎంపిటిసి ఆనుమాల మంజుల మంత్రినీ కలిసి లిఫ్ట్ ట్రాన్స్ఫార్మర్ ,మోటార్ల రిపేర్ గురించి మంత్రికి తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖరీఫ్ పంటకు మల్లాపూర్ నుండి వచ్చే ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా చివరీ ఆయకట్టువరకు నీరు అందిస్తానని తెలిపారు. రబీ పంట వరకు లిఫ్ట్ ని మరమ్మతు చేయించి రైతులకు నీరు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## రేషన్ కార్డులను పంపిణీ చేసిన జువ్వాడి నర్సింగరావు



మల్లాపూర్:ఆగస్టు26

మండలంలోని ముత్యంపేటతో పాటు పలుగ్రామాలలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈసందర్భంగా నర్సింగారావు మాట్లాడుతూ గతంలో ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డాక 10 సంవత్సరాలు ప్రభుత్వాన్ని నడిపిన టిఆర్ఎస్ పార్టీ కనీసం ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని అన్నారు.వారి కుటుంబానికి మాత్రం మంత్రి పదవులు ఇచ్చి లబ్ది పొందినారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు అన్ని పార్టీలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లతో పాటు ఉచిత కరెంటు రేషన్. కార్డులను కూడా మంజూరు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక టిఆర్ఎస్ నాయకులు ఏం మాట్లాడుతున్నారో వారికే తెలియకుండా పోతుందన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో నర్సింగారావుతోపాటు కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి,మాజీ ఎంపీపీ నల్ల రాజన్న,నల్ల బాపురెడ్డి,పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, బొల్లం రఘువర్ధన్,ఎలేటి నరేందర్ రెడ్డి,అల్లూరి మహేష్ రెడ్డి,వాకిటి భూమారెడ్డి, ఎడ్డు ఆనంద్,సురక్ష,సుద్దాల ఆశన్న, కుక్కదువ్వనరసయ్య,వెంగల్ నరసయ్యతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సాదా భయానామాలపై

### హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం హర్ష నీయం



ధర్మారం: ఆగస్టు 26 (తెలంగాణ వాణి విలేకరి)

రాష్ట్రవ్యాప్తంగా ఆరేళ్లుగా పెండింగ్ లో ఉన్న సాదాభయానామల పై మంగళవారం హైకోర్టు ఇచ్చిన తీర్పుపై కొనుగోలుదారులు హర్షం వ్యక్తం చేశారు.. సాదా భయనామా కాగితాలను పరిగణంలోకి తీసుకోని పట్టాలు చేయాలని దరఖాస్తు చేసి ఆరేళ్లు గడుస్తున్న వాటి పరిష్కారానికి నోచుకోకపోవడం పట్ల విక్రయదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో మంగళవారం సాదాభయానమా కాగితాలను క్లియరెన్స్ చేయాలని హై కోర్ట్ ఆర్డర్ ఇవ్వడం పట్ల కొలుగోలుదారులు సంతోషం వ్యక్తం చేశారు. భూములు కొని ఏళ్లు గడుస్తున్నా పట్టాలు కాక విక్రయదారుకు డబ్బులు చెల్లించి అనేక ఇబ్బందులు పడుతున్నామని హైకోర్టు తీర్పు ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తున్నామని కొనుగోలుదారులు అన్నారు.

# జగిత్యాల నుంచే జర్నలిస్టుల పోరు యాత్ర

**-సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ జాప్యం తగదు**

**-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

**-జగిత్యాల టీడబ్ల్యూజేఎఫ్ లో భారీగా చేరికలు**



జగిత్యాల: ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి)

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, దీర్ఘ కాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అయినా, జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జన చైతన్య యాత్ర చేస్తామని, ఈ యాత్ర జగిత్యాల నుంచే ప్రారంభిస్తామని ఆయన ప్రకటించారు. సమస్యలపై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చా రు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని రూబీ ఫంక్షన్ హాలులో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సర్వసభ్య సమావేశం, జర్నలిస్టుల జాయినింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల జీవన స్థితిగతులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా మండలస్థాయి విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్ల జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మ రించాయని ఆయన విమర్శించారు. చెట్టు పేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తూ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు.ఆ సంఘాల పట్ల జర్నలిస్టులు పూర్తి విశ్వాసం కోల్పోతున్నారని అన్నారు.గత ప్రభుత్వం గానీ,ఈ ప్రభుత్వం కానీ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా కోర్టు కేసుల సాకుతో అన్యాయం చేశాయని అన్నారు. చాలా ఏళ్ళుగా చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఇతర సంఘాల నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తామని తెలిపారు. జగిత్యాల జిల్లాలో టీయూడబ్ల్యూజే- ఐజేయు సంఘాల నుంచి చాలా మంది జర్నలిస్టులు ఫెడరేషన్ లో చేరడం ద్వారా సంఘం మరింత బలపడిందని అన్నారు. ఫెడరేషన్ లో చేరిన ఐజేయూ నేషనల్ కౌన్సిల్ మెంబర్ మహ్మద్ ఇమ్రాన్, నాయకులు కోటగిరి ధశరథం, గుండేటి రాజు తదితరులను ఆయన అభినందించారు.ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్ డబ్ల్యూజే) కార్యదర్శిపులిపలుపుల ఆనందం, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుడితాడు బాపురావు తదితరులు మాట్లాడుతూ, జగిత్యాల జిల్లాలో ఫెడరేషన్ ను మరింత బలోపేతం చేయాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టుల సమస్యలపై నిరంతం పోరాడుతూ,జర్నలిస్టులకు అండగా ఉంటుందని అన్నారు. విలేకరులు పాలకుల ముందు తలవంచకుండా స్వతంత్రంగా వ్యవహరించాలని అన్నారు. జిల్లా అధ్యక్షుడు ద్యావర సంజీవ రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు జైపాల్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎన్నం కిషన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మేనేని రవీందర్ రావు, ఉపాధ్యక్షులు రాగం రమేష్, కాసం శ్రీనివాస్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి ఆముదం లింగారెడ్డి, సహాయ కార్యదర్శి కాంతారావు,కోశాధికారి మేనేని శ్రీనివాస రావు, కార్యవర్గ సభ్యులు సీహెచ్ రోజా, బి.లావణ్య తదితరులు పాల్గొన్నారు.

**-జిల్లా అధ్యక్షుడిగా ఇమ్రాన్**

– తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా మహ్మద్ ఇమ్రాన్(ఆంధ్రప్రభ జిల్లా బ్యూరో) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇప్పటి వరకు అధ్యక్షుడిగా ఉన్న ద్యావర సంజీవ రాజు అధ్యక్ష పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఆయన స్థానంలో ఇమ్రాన్ ను జనరల్ బాడీ సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అదేవిధంగా ద్యావర సంజీవరాజును(సూర్య జిల్లా రిపోర్టర్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నుకున్నారు. వీరితో పాటు జిల్లా ఉపాధ్యక్షుడు కోటగిరి దశరథం (మన తెలంగాణ),సాంస్కృతిక కార్యదర్శిగా గుండేటి రాజు(సీనియర్ జర్నలిస్టు)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు

### పిఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



హైదరాబాద్/ శేరిలింగంపల్లి ఆగస్టు 26 (తెలంగాణ వాణి విలేఖరి)

శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికి, కార్పొరేటర్లకు, ప్రజాప్రతినిధులకు , నాయకులకు ,కార్యకర్తలకు, వార్డ్ మెంబర్లకు, ఏరియా కమిటీ ప్రతినిధులకు, శ్రేయభిలాషులకు,అభిమానులకు ,పాత్రికేయ మిత్రులకు, అధికారులకు ,అనాధికారులకు ,మిత్రులకు ఆత్మీయులకు వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలియచేసిన పిఏసీ చైర్మన్ ఆరెకపూడిగాంధీ ఈ సందర్భంగాపి ఏసీ చైర్మన్ గాంధీమాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను దరిచేర్చేవాడువినాయకుడు.అని అందుకే ఆయన్ను విఘ్నేశ్వరుడు అంటారు అని ఎంతోమంది దేవుళ్లు ఉన్నప్పటికీ మొదట పూజలు అందుకునేది ఆయనే కాబట్టి ఆదిదేవుడుగా కొలుస్తారు అని ఏనుగు తల, మనిషి శరీరం కలిగి ఉండి ఒకే దంతం కలిగి ఉండటంచేత ఏకదంతుడుగా కీర్తించబడుతున్నాడు అని దేవగణాలకు అధిపతి కాబట్టి గణపతిగా పూజలు అందుకుంటున్నాడు అని సకల లోకాల సర్వ జనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య పండుగ వినాయక చవితిని అందరూ ఘనంగా జరుపుకోవాలనిఅని పిఏసీ చైర్మన్ తెలియజేసారు.

## వైన్స్ టెండర్లలో 25% కోట ఇవ్వాల్సిందే

### మూల శ్రీనివాస్ గౌడ్ బుగ్గారం మండల గౌడ్ సంఘం అధ్యక్షులు



జగిత్యాల/ బుగ్గారం :ఆగస్టు 26 (తెలంగాణ వాణి విలేకరి )

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం లో మంగళవారం రోజు గౌడ సంఘం మండల అధ్యక్షులు మూల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మూల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గౌడల కు మద్యం షాపులలో 25% శాతం రిజర్వేషన్ ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చి మేనిఫెస్టో లో పెట్టి ఇప్పుడు పాత వాటినే కొనసాగించడం గౌడ జాతిని మోసాగించడమే అవుతుందని ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే 25% రిజర్వేషన్ ఇవ్వాలని బుగ్గారం మండలం గౌడ సంఘం అధ్యక్షులు మూల శ్రీనివాస్ తెలిపారు ఈ కార్యక్రమం లో తెరాస పట్టణ అధ్యక్షులు పొన్నం సతయ్య గౌడ్ తెరాస మండల ఉప అధ్యక్షులు బిసగోని తిరుపతి గౌడ్ గౌడ సంగము ఉపాధ్యక్షులు ముంజల కొమురెల్లి గౌడ్ వార్డు సభ్యులు పొన్నం శంకర్ గౌడ్ నవీన్ గౌడ్ చింటూ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు

### గిరిజన తండాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



జగిత్యాల: ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి)

ప్రభుత్వ ఆదేశాల మేరకు గిరిజన గ్రామాలలో వివిధ అభివృద్ధి పనుల కొరకు అంచనాలను తయారు చేయడానికి గాను మంగళవారం జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జగన్నాథ్ పూర్, నాయకపు గూడెం గ్రామాలలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు. జిల్లాలోనీ గిరిజన గ్రామాలు మరియు తండాలలో అవసరమైన పలు అభివృద్ధి పనులు సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజీలు, పాఠశాల భవనాలు, అంగన్వాడీ సెంటర్లు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, కమ్యూనిటీ హాళ్లు, వాటర్ ట్యాంకులు వంటి సౌకర్యాలను గుర్తించి, అవసరమైన అంచనాలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గిరిజన అభివృద్ధి శాఖ అధికారి రాజ్‌కుమార్, డిపిఓ మదన్ మోహన్, పీఆర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు లక్మన్ రావు, ఎంపీడీవో చిరంజీవి, తహసిల్దార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## మట్టి వినాయకుణ్ణి పూజిద్దాం

### పర్యావరణాన్ని కాపాడుదాం.

**మట్టి వినాయకుల ప్రతిమల ఉచిత పంపిణీ చేసిన అక్షయ స్వచ్ఛంద సేవాసంస్థ**

ఇబ్రహీంపట్నం ఆగస్టు 26 (తెలంగాణ వాణి విలేకరి)

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో అక్షయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వద్ద మట్టి వినాయక ప్రతిమల ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎస్సై అనిల్ పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఎస్సై అనిల్ మట్లాడుతూ "పర్యావరణ హితం కోసం ఈ కార్యక్రమము నిర్వహించడం అభినందనీయమని,మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని,అదే విధంగా ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో వినాయక నవరాత్రులు జరుపుకోవాలని,ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో,సామరస్యం తో వినాయక నవరాత్రులు జరుపుకోవాలని" సూచించారు.తధనంతరం సంస్థ అధ్యక్షుడు ఎస్.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సంస్థ స్థాపనకు ముందు సేవా కార్యక్రమాలు నిర్వహించామని,మహాభారతం లోని అక్షయ పాత్ర ని స్పూర్తిగా తీసుకుని మా సంస్థ కు అక్షయ పేరు ను నిర్ణయించడం జరిగిందని,వరుసగా 5 వ సారి పర్యావరణ హితం కోసం ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడం జరిగిందని.ఈ కార్యక్రమానికి ప్రతి సంవత్సరం సహకరిస్తున్న మిత్రులందరికీ ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుకున్నారు.వారి సహకారంతో,సమిష్టితత్వంతో అనేక కార్యక్రమాలు వినూత్నంగా, విజయవంతంగా నిర్వహించడం జరిగిందని,భవిష్యత్తులో మా సంస్థ తరపున సమాజాన్ని జాగృతం చేసే కార్యక్రమాలు నిర్వహించే శక్తి ఆ విఘ్నేశ్వరుడు ప్రసాదించాలని,వినాయక నవరాత్రి ఉత్సవాలను అందరు భక్తి, శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు ఎన్.సతీష్ చందర్,ప్రధాన కార్యదర్శి పి.రమేష్,లక్ష్మణ్,రాము, రాజు,రమేష్, మహేందర్,సుధాకర్,ప్రతాప్,ప్రకాష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో మహిళా సమానత్వ దినోత్సవం.



జగిత్యాల: ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి)

ఎక్కడైతే స్త్రీ,పురుష సమానత్వం ఆమలవుతుందో అక్కడి నుంచే అభివృద్ధి మొదలవుతుందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు.మంగళవారం సీనియర్ సిటీజేన్స్ జిల్లా కార్యాలయంలో మహిళా సమానత్వ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న 36 మంది మహిళలను సన్మానించారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ 1920 నుంచి వందేళ్ళలో మహిళలు భూగర్భము నుంచి అంతరిక్షం వరకు అన్నీ మహిళలు చేసి చూపించారన్నారు. మహిళా చట్టాలపై రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కే.కృష్ణా రెడ్డి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,కౌన్సెలింగ్ అధికారి పి.సి.హన్మంత రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్,సంయుక్త కార్యదర్శి దిండిగాలవిఠల్,జగిత్యాల ,కోరుట్ల,మెట్ పల్లి డివిజన్ ల సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ ప్రతినిధులు రాజేశ్వర్, పబ్బా శివా నందం,రాజ్ మోహన్,వొజ్జల బుచ్చిరెడ్డి,కమలాకర్,ప్రభాకర్ రావు,గంగారాం, డివిజన్ ,వివిధ మహిళా సంఘాల జిల్లా ప్రతినిధులు కస్తూరి శ్రీమంజరి, ,గంగం జలజ,,రాధ,బక్క శెట్టి లక్ష్మీ, పద్మజ,తదితరులు పాల్గొన్నారు.

RNI NO.APTEL/2012/53127



# గణేష్ విగ్రహాలను పంపిణీ

హైదరాబాద్/ శేరిలింగంపల్లి ఆగస్టు 26(తెలంగాణ వాణి విలేకరి)

శేరిలింగంపల్లి నియోజకవర్గ కొండాపూర్ డివిజన్ శ్రీరాంనగర్ కాలనీ ఏ. బ్లాక్ శ్రీరాంనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కే.శివకుమార్ ఆధ్వర్యంలో గణేష్ విగ్రహాలు కాలనీ పిల్లలకి, పెద్దలకి,మహిళలకి పంచడం జరిగింది. కార్యక్రమంలో టీ వి రమణ, చంద్ర మౌళి, నర్సింహా రెడ్డి,వెంకటేశ్వరులు,శ్రీనివాస్, మహిళా నాయకురాలు విజయలక్ష్మి, ఆదిలక్ష్మి, వాణి టీచర్, దేవిక, రజిని, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

జగిత్యాల/వెల్గటూర్: ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి)





వినాయక చవితి సందర్భంగా వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల లో విద్యార్థులచే పర్యావరణ రహిత మట్టి గణపతుల ను తయారు చేసే విధానాన్ని ఉపాధ్యాయులు దగ్గరుండి విద్యార్థులచే తయారీ విధానం విద్యార్థులకు నేర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ మాట్లాడుతూ మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణం కాపాడదాం అని విద్యార్థులకు తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల కంటే మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలు నీటిలో త్వరగా కరిగి జల కాలుష్యం చేయవు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలైతే నీటిలో తొందరగా కరుగక దానికి వేసిన రంగులు నీటిలో నివసించే జలచరాలపై జలచరాలపై దుష్ఫలితాలు సంభవించును,కావున రంగుల వినాయకుడు వద్దు మట్టి గణపతు లే ముద్దు అని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ జ్యోతి, రాజేష్, శ్రావణి, వనజ, రజిత, కళ్యాణి, సంధ్య, ఆండాళ్, రజిత,మమత, మంజు భార్గవి, సమత, వి. శిరీష, అనూష, సాహితీ, కార్తిక, స్వప్న, శిరీష, మానస, అనిత విద్యార్థులు పాల్గొన్నారు.

# పెన్షన్ సమస్యల పరిష్కారంకు సంఘటితంగా ఉద్యమిస్తాం.

**-పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్.**



జగిత్యాల: ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి)

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో సంఘటితముగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని టీ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా సంఘ కార్యాలయంలో జిల్లా స్థాయి పెన్షనర్ల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి పెన్షనర్స్ డైరెక్టరేట్ ను ఏర్పాటు చేయాలన్నారు.తెలంగాణ ఉద్యమంలోపాల్గొన్న పెన్షనర్లకు ఉద్యోగుల కు ఇచ్చినట్లుగా ప్రోత్సాహక ఇంక్రిమెంట్ ప్రకటించాలన్నారు.ఏప్రిల్ 2024 తర్వాత రిటైర్మెంట్ అయినవారికీ పెన్షనరీ ప్రయోజనాలు సత్వరం చెల్లించాలన్నారు. పెండింగ్ డి.ఏ.లు ఇవ్వాలని,మెరుగైన పీ అర్ ప్రకటించాలని,రూ.398 వేతనం తో నియమించబడ్డ స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, నగదు రహిత వైద్య చికిత్స కోసం ఈ.హెచ్.ఎస్.ను వెంటనే అమలు చేయాలి. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం , అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి కొయ్యడ సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్ మోహన్,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, రాయికల్ అధ్యక్షుడు వేణుగోపాల్ రావు,జిల్లా, మండల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# యూరియా కొరతను నిరసిస్తూ..రాస్తారోకో



## ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

మెదక్ / నర్సాపూర్/ ఆగస్టు26 (తెలంగాణ వాణి ప్రతినిధి)

నర్సాపూర్ మున్సిపల్ యూరియా కొరతను నిరసిస్తూ మంగళవారం నర్సాపూర్ చౌరస్తావద్ద రైతులు నిరసన వ్యక్తం చేస్తూధర్నా కార్యక్రమం నిర్వహించారుఅదే సమయంలో ఎమ్మెల్యే సునితారెడ్డి నర్సాపూర్ మీదుగా గోమారం వెళ్తున్నారు, చౌరస్తా వద్ద నిరసన కారులు ఎమ్మెల్యే సునితారెడ్డి వాహనాన్ని ఆపి యూరియా అందడం లేదని మొరపెట్టుకోగావారికి మద్దతుగా ఎమ్మెల్యే సునితారెడ్డి రోడ్డు పై బైఠాయించి రైతులకు మద్దతుగా నిరసన తెలిపారు వాహనాలు ఎక్కడికక్కడ రాకపోకలుస్తంభించిపోలీసులు అక్కడకు చేరుకుని ఎమ్మెల్యే సునితారెడ్డిని అరెస్టు చేసి పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారుఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత మూడు రోజులుగా వివిధ గ్రామాల నుండి రైతులు యూరియా కోసం ఉదయం ఆరు గంటలనుండి తిండీ తిప్పలులేకుండా సాయంత్రం వరకు క్యూ లైన్ లో నిలబడితే ఒక్క బస్తా యూరియా కూడా రైతులకు అందడం లేదన్నారునిరాశ చెందిన రైతులు నేడు రోడ్లమీదకు రావడం జరిగిందన్నారు,ప్రభుత్వానికి ముందుచూపుతో ప్రణాళిక లేనందువల్లే ఈ పరిస్థితి దాపురించిందన్నారు,ఒక బస్తా యూరియా 260 రూపాయల సంచిని 400రూపాయలకు దళారులను ఆశ్రయించి రైతులు కొనుగోలు చేసి నష్ట పోతున్నారనివాపోయారు,తక్షణమే రైతులకు సరిపడయూరియాఇవ్వాలనిలేనిపక్షంలో మున్ముందు రైతులతీవ్రనిరసనలు ఉంటాయనిఆమె ప్రభుత్వాన్నిహెచ్చరించారుఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు సత్యం గౌడ్ ప్రసాద్మండల పార్టీ అధ్యక్షులు భోగ శేఖర్పట్టణ అధ్యక్షులు పంబల్ల బిక్షపతి,నాయకులు పడిగే నర్సింలుఅందూరి సుధాకర్ రెడ్డిసుదీప్తదితరులు వున్నారు

# జర్నలిస్టుల హక్కుల సాధనకై కలిసికట్టుగా పోరాటం చేద్దాం

- **అక్రెడిటేషన్ కార్డుల పొడగింపు ప్రక్రియకు ముగింపు పలకాలి**
- **నూతన అక్రెడిటేషన్ కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలి**
- **అక్రెడిటేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలి**
- **అర్హులైన ప్రతి జర్నలిస్టుకు నివేశన స్థలాలను అందించాలి**
- **జిల్లా కార్యవర్గ సమావేశంలో అధ్యక్షులు లాయక్ పాషా**





రాజన్న సిరిసిల్ల,ఆగస్టు 26 (తెలంగాణ వాణి) :

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టీయూడబ్ల్యూజే హెచ్ 143, ఎలక్ట్రానిక్ మీడియా టెంజు రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యవర్గ సమావేశం గంభీరావుపేట మండలం నర్మాల లో మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జర్నలిస్టుల హక్కుల సాధింపు కోసం, సంక్షేమం సాధన, సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్టు సమాజం కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు. ప్రభుత్వం తరఫున రావలసిన హెల్త్ కార్డులు ఇంతవరకు రాకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం స్పందించి జర్నలిస్టులకు వెంటనే హెల్త్ కార్డులను మంజూరు చేయాలన్నారు. అక్రెడిటేషన్ కార్డుల పొడగింపు విధానానికి స్వస్తి పలికి కొత్త కమిటీలను ఏర్పాటు చేసి నూతన కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం నివేశన స్థలాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను జిల్లా కమిటీ తీవ్రంగా పరిగణించింది. జర్నలిస్టుల భద్రత కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలను తీసుకురావాలని కోరారు. మండలాల వారీగా టీయూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ ను బలోపేతం కోసం ప్రతి సభ్యుడు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు సామల గట్టు, మహమ్మద్ అజీమ్, ఉపాధ్యక్షులు రేగుల రాంప్రసాద్, పరశురాం ,అనిల్ కుమార్, కోశాధికారులు అందే దేవేందర్, సయ్యద్ ఖలీమ్, కార్యదర్శులు షేక్ రియాజ్, బాలరాజు, మోహన్, సలావుద్దీన్, శేఖర్ రెడ్డి, పంజా సంపత్ కుమార్, బాబు, అరిగే రమేష్ లతోపాటు కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# దహన సంస్కారాల కు ఆర్థిక సాయం



రాజపేట ఆగస్టు: 26(తెలంగాణ వాణి విలేకరి)

రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామానికీ చెందిన నిరుపేద అయిన ఇంజ ఎల్లమ్మ అనారోగ్యం తో మరణించారు. వారి కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం కీర్తిశేషులు ఇంజ నర్సయ్య ఫౌండేషన్ చైర్మన్ ఇంజ నరేష్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు ఇంజ నరేష్ 5,000/-రూపాయలు అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సాయం వారి కుటుంబ సభ్యులు ఇంజ అయిలయ్య,ఇంజ మహేష్,ఇంజ నవిన్ లకు అందజేశారు. బీర్ల ఫౌండేషన్ నుంచి వచ్చే బియ్యాన్ని కూడా వారి కుటుంబానికి త్వరలో అందిస్తామని హామీ ఇచ్చారు. కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కళ్లెం పాండు,ఇంజ శ్రీరాములు, ఇంజ స్టీవెన్ చేర్యాల నాగయ్య ఇంజ బాబు,ఇంజ దాస్ చేర్యాల లక్మయ్య,వినోద్ ఇంజ దాస్, చేర్యాల లక్ష్మయ్య ఇంజ స్వామిఇంజ బాబూరావు,ఇంజ నరేష్ వేల్పుల జేయంత్,ఇంజ బబ్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాకల్ల శ్రీకాంత్ సుధాకర్ రఘు కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కు

## వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



జగిత్యాల /బుగ్గారం :ఆగస్టు 26 (తెలంగాణ వాణి విలేకరి )

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం కేంద్రంలో మంగళవారం రోజు బుగ్గారం రహదారి పైన బిఆర్ఎస్ నాయకులు అందరూ బయటయించి రాస్తారోక వహించారు. రైతుల పక్షాన రైతులకు సరియైన సకాలంలో సరిపోయే యూరియాలు స్థానిక కాంగ్రెస్ ప్రభుత్వం అందివ్వడం లేదని రైతులకు యూరియా బస్తాల కొరకై బారులు తీరే కష్టాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని మాట్లాడుతూ రైతులను ఎందుకింత ఇబ్బందుల పాలు చేస్తున్నారని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అనంతరం తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి బి ఆర్ఎస్ నాయకులంతా తాసిల్దార్ కు వినతి పత్రం కూడా అందజేయడం జరిగింది. రైతులకు సరైన సకాలంలో యూరియాలు అందించి రైతుల బాధలను తీర్చాలని స్థానిక ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. రైతులకు యూరియలు సరైన సకాలంలో అందివ్వకుంటే రైతుల పక్షాన రాస్తారోహకలు వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు బుగ్గార మండల అధ్యక్షులు గాలిపల్లి మహేష్ మూల శ్రీను కట్ట రాజేందర్ సిరినేని మల్లేశం కోలరాజు అబ్దుల్ రహమాన్ సత్తన్న చంద్రకాంత్ ఉరుమట్ల బుచ్చన్న వెలుగొండ గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొనడం జరిగింది.

# మట్టి విగ్రహాలుపూజించాలి పర్యావరణాన్ని కాపాడాలి



నర్సాపూర్/ తూప్రాన్ / ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి)

మట్టి విగ్రహాలనే పూజించాలని ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారుకలెక్టర్ తూప్రాన్ పర్యటనలో అల్లాపూర్ గ్రామంలో గణపతి మట్టి విగ్రహాల తయారీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో మట్టి విగ్రహాలనే పూజించాలని వివిధ రంగులతో విష రసాయనాలతో తయారు చేసిన వినాయక ప్రతిమలను పూజకు ఉపయోగించరాదని రంగు రంగుల విగ్రహాలు అత్యంత ప్రమాదకరం నిమజ్జనంలో జలజీవరాశులకు హాని చేస్తాయన్నారుపర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారుమట్టి ప్రతిమ లను పూజించి సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములమవుదాం ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు ఈ కార్యక్రమంలో కుమ్మరి బాలకృష్ణ వారి బృందం తదితరులు పాల్గొన్నారు

# డిండిలో ఘనంగా ఎల్లమ్మ తల్లికి బోనాలు



డిండి ఆగస్టు 26( తెలంగాణ వాణి ప్రతినిధి )

డిండి మండల కేంద్రంలోని ఇంద్ర నగర్ కాలనీలోని ఎస్సీల కుల దైవం అయిన ఎల్లమ్మ తల్లికి బోనాలను అంగరంగ వైభవంగా బ్యాండ్ డబ్బుల చప్పులతో గ్రామ పెద్దల సమక్షంలో కులదైవమైన ఎల్లమ్మకు తల్లికి భక్తిశ్రద్ధలతో బోనాలు తీశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఉచితంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

నర్సాపూర్/ శివంపేట / ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి)

శివంపేట మండలం మట్టి గణపతులను పూజించడం వల్ల పర్యావరణానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఎమ్మెల్యే సునితారెడ్డి అన్నారు కృత్రిమ రంగులతో తయారు చేసిన గణపతుల ను చెరువులో వేయడం వలన నీటి కాలుష్యం ఏర్పడుతుందన్నారు,మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలనిపిలుపునిచ్చారువినాయక నవరాత్రి ఉత్సవాలలోభాగంగా ఇండ్లలలో గణపతులను పెట్టుకునిపూజించే భక్తులకు మట్టి గణపతులను తీసుకెళ్లాల్సిందిగా ఆమె కోరారు మట్టి గణపతిని పూజించడం పర్యావరణానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని అన్నారు మంగళవారం దొంతి గ్రామంలో చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే సునితారెడ్డి 500 ఐదు వందల మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు మన్సూర్ కల్లూరి హరికృష్ణ హనుమంత్ రెడ్డిశ్రీనివాస్ గౌడ్ బిక్షపతి రెడ్డివెంకట్ రెడ్డిసిలివేరు ఆంజనేయులులాయక్ షేక్సిలివేరువీరేశం ప్రభాకర్ రెడ్డి, మహిపాల్ రెడ్డిశ్రీశైలం యాదవ్కుంట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# మట్టి గణపతుల వినియోగం అవసరం



జహీరాబాద్/టౌన్: ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి)

పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా మట్టి గణపతుల వినియోగం సమాజానికి ఎంతో మేలు చేస్తుందని ప్రముఖ జర్నలిస్టు ప్రవీణ్ కుమార్ అభిప్రాయపడ్డారు. గణేశుడి పురాణ ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ, మట్టితో తయారైన విగ్రహ రూపంలోనే ఆయన ఎక్కువగా పూజలందుకుంటారని అన్నారు. మట్టి గణపతిని పూజించడం ద్వారా అనేక యాగాల ఫలితాలు లభిస్తాయని పండితులు చెబుతున్నారని చెప్పారు.“పాజిటివ్ ఎనర్జీ కోసం, ప్రకృతిని కాపాడేందుకూ మట్టి విగ్రహాలే శ్రేయస్కరం. హిందూ ధర్మ గ్రంథాలు, పురాణాల్లో మట్టి గణపతుల ప్రాముఖ్యత గురించి విపులంగా వివరించారు,”అని ప్రవీణ్ తెలిపారు.ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారైన విగ్రహాలు నీటిని, మట్టి ని కలుషితం చేస్తూ పర్యావరణానికి తీవ్రంగా హాని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని పిలుపునిచ్చారు.ప్రతి ఇంటిలో మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించి పూజిస్తే అది శుభప్రదమే కాకుండా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమని” ఆయన అన్నారు.

# న్యాయవాదిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



వేములవాడ,ఆగష్టు 26 (తెలంగాణ వాణి) :

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లి కోర్టు బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, న్యాయవాది తన్నీరు శ్రీకాంత్ పై కొంతమంది దుండగులు దాడి చేసి తీవ్రంగా గాయపరచడాన్ని నిరసిస్తూ వేములవాడ పట్టణ న్యాయవాదులు మంగళవారం కోర్టు విధులను బహిష్కరించి, కోర్టు ప్రధాన ద్వారం ముందు నిరసన తెలిపినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండా రవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో న్యాయవాదులపై దాడులు పరిపాటిగా మారిపోయాయని, న్యాయవాదులకు ప్రభుత్వం లైసెన్సుడు, గన్ లను ఇప్పించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేసి న్యాయవాదులకు రక్షణ కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల్ గౌడ్, రేగుల దేవేందర్, పిట్టల మనోహర్,పెంట రాజు, కటకం జనార్ధన్, కిషోర్ రావు, మాదాసు దేవయ్య, నర్సింగరావు, బొడ్డు గంగరాజు, మారుమొఖం అనిల్ కుమార్, హరికృష్ణ, కనికరపు శ్రీనివాస్, కనపర్తి రాజశేఖర్, గుడిపల్లి మహేష్, పొత్తూరు మల్లేశం, జనార్ధన్, ఆదిత్య, మహిళా న్యాయవాదులు తమిరి అన్నపూర్ణ, నాయిమా నాసారి ఉన్నారు.

# అక్టోబర్ లోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



వేములవాడ,ఆగష్టు 26 (తెలంగాణ వాణి) :

అగ్రహారం అంజన్న ఆలయంలో చేపట్టిన అభివృద్ధి పనులు రానున్న అక్టోబర్ లోగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ మండలం అగ్రహారంలోని హనుమాన్ ఆలయం వద్ద రూ.31 లక్షలతో ఆర్చి, ప్రాకారం సాలహారంతో కలిసి, కమాన్ నిర్మాణ ఇటీవల మొదలు పెట్టగా, కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ఆర్చి, ప్రాకారం సాలహారంతో కలిసి, కమాన్ నిర్మాణ పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణాల విషయమై అధికారులకు పలు సూచనలు చేశారు.ఇక్కడ పంచాయతీ రాజ్ శాఖ డీఈ విష్ణువర్ధన్, అగ్రహారం అంజన్న ఆలయ ఈఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## బాసర మున్నూరుకాపు నిత్యాన్నదాన సత్రానికి ఎంపీ రవిచంద్ర భారీ విరాళం



కరీంనగర్:ఆగష్టు 26 (తెలంగాణ వాణి)

మాజీ మంత్రులు గంగుల కమలాకర్,జోగు రామన్న లతో కలిసి రూ.10లక్షల చెక్కు అందజేసిన:ఎంపీ రవిచంద్ర. హైదరాబాద్:ఆగష్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిది) బీఆర్ఎస్ పార్లమెం టరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు,మున్నూరు కాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ మంత్రులు గంగుల కమలాకర్, జోగు రామన్నలతో కలిసి చదువుల తల్లి సరస్వతి అమ్మ వారు కొలువైన బాసరలో మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రానికి రూ.10లక్షల చెక్కు అందించారు. నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యం లో ఈ సత్రాన్ని నెలకొల్పారు.మాజీ మంత్రి జోగు రామన్న నాయక త్వాన ముధోల్ నియోజకవర్గం మున్నూరుకాపు సంఘం అధ్య క్షులు రోళ్ల రమేష్,ప్రముఖులు డాక్టర్ కిరణ్ కొమ్రెవార్,పిప్పర కృష్ణ,సిద్ధంవార్ వివేకానంద,మంద లింగన్న,కోర్వ శ్యామ్,తోట రాము, చిమ్మన్ పోశెట్టి,వెన్నెల అనిల్ తదితరులు మంగళవారం బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీ లోని క్యాంప్ కార్యాలయంలో ఎంపీ రవిచంద్ర,ఎమ్మెల్యే గంగుల కమలా కర్ లతో సమావేశమయ్యారు.ఆ తర్వాత ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రులు గంగుల కమలాకర్,మాజీ మంత్రి జోగు రామన్నలతో కలిసి రూ.10 లక్షల చెక్కును నిత్యాన్నదాన సత్రం ట్రస్ట్ చైర్మన్ రోళ్ల రమేష్ కు సంఘం ప్రముఖుల సమక్షంలో అందజే శారు.ఈ సందర్భంగా వారు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతూ రవిచంద్ర,కమలాకర్ లను శాలువాలతో సత్కరించారు.

## సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించాలి కలెక్టర్ పమేలా సత్పతి

**-ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలు పాటించాలి.**

**-సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలి.**



కరీంనగర్:ఆగష్టు 26 (తెలంగాణ వాణి)

ప్రభుత్వ,ప్రైవేటు వైద్యులు ఎవరైనా సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం ప్రైవేట్ ఆసుపత్రిల నిర్వాహకులకు "క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్,పి. ఎన్.డి.టి చట్టం"పై వర్క్ షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడు తూ ప్రైవేటు ఆసుపత్రులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని అన్నారు.అగ్ని ప్రమాదాల నివారణకు అవసర మైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.అత్యవసర మార్గాలు, లిఫ్టులు ఉన్నచోట అదనపు మెట్ల మార్గాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు.10 మంది కంటే ఎక్కువ ఉద్యోగులు ఉంటే ఐసీసీ కమిటీలు ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రైవేటు అంబులెన్సను వారి ఆసుపత్రుల్లోనే నిలుపు కోవాలని,ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద నిలిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మున్సిపల్ శాఖకు చెల్లించాల్సిన ఆస్తి పనులను విధిగా చెల్లించాలని అన్నారు. సిజేరియన్ కాన్పులలో కరీంనగర్ ముందుండడం బాధాకరమైన విషయమని అన్నారు.అనవసరంగా సిజేరియ న్లు చేయకూడదని,సాధ్యమైనంత వరకు నార్మల్ డెలివరీలకు ప్రయత్నించాలని సూచించారు. లింగ నిర్ధారణ,భ్రూణ హత్యలు వంటివి వెలుగు చూస్తే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరిం చారు.సాధారణ డెలివరీలలో ప్రభుత్వ ఆసుపత్రులు ముందు వరుసలో ఉన్నాయని తెలిపారు. గత ఏడాదిన్నర కాలంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 12 శాతం డెలివరీలు పెరిగాయని తెలిపారు. ప్రతినెలా ఆన్లైన్లో సమర్పించాల్సిన ఓపి,ఐపి తదితర నివేదికలను 5వ తేదీ లోపు సమర్పించాలని అన్నారు.అన్ని ప్రైవేట్ హాస్పత్రిలోనూ ఆరోగ్య మహిళ ఉచిత వైద్య సేవలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా లభించే మందుల వివరాలు డిస్ప్లేచేయాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి,ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నరేష్,ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వా హకులు,వైద్యులు పాల్గొన్నారు.

## మూడు నెలలుగా అందని ఉపాధి హామీ కూలీల డబ్బులు.

**ఉపాధి హామీ కూలీ డబ్బులను వెంటనే చెల్లించాలి**

**మాజీ సర్పంచ్ నైన కంటి ప్రభాకర్ రెడ్డి.**



మొగుళ్ళపల్లి ఆగస్టు 26
(తెలంగాణ వాణి ప్రతినిధి)

మొగుళ్లపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించిన అనంతరం పిడిసిల్ల మాజీ సర్పంచ్ నైనకంటే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.నాటి కేంద్ర ప్రభుత్వం 2005లో 100 రోజుల పని కల్పించాలనే సంకల్పంతో నాటి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చింది. నాటి నుండి దేశ ప్రజలకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రూపకల్పన చేసి వ్యవసాయ వ్యవసాయేతర కూలీలకు ప్రతి సంవత్సరం 100 రోజుల పని కల్పించే ఉద్దేశంతో దేశవ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పిస్తూ స్త్రీ. పురుషుల భేదం లేకుండా అందరికీ ఒకే వేతనం ఒకే కూలిగా పని కల్పిస్తున్న విషయం తెలిసిందే. కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత మూడు నెలల కూలీ డబ్బులు అందించడంలో విఫలం అయ్యాయని వారు . అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలు కూలీ డబ్బులకు ఎదురు చూస్తున్నారని. జూన్ జూలై ఆగస్టు మాసాలలో పనిచేసిన కూలీ డబ్బులు నేటికీ అందకపోవడంతో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కూలీలు ఇంకా ఎంతకాలం ఎదురుచూడాలో స్పష్టత లేదని వారు అన్నారు. సంబంధిత మండల స్థాయి అధికారులను పలుమార్లు అడుగుతుంటే డబ్బులు ప్రభుత్వాలు కేటాయించి ఇవ్వాలని మాకు ఎలాంటి సమాచారం ఉండదని చేతులెత్తేస్తున్నారని.మాకు ఏం తేలి తెలియదని వారు అంటున్నారని తెలిపారు. కనీసం కూలి డబ్బులు కూడా ఇవ్వలేని దుర్మార్గమైన పరిపాలన దేశంలో మరియు తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుందని వారు ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలు రోజువారి కూలీ డబ్బులతో జీవనం కొనసాగిస్తుంటే పని చేయించుకుని నేటి వరకు కూలీలకు డబ్బులు చెల్లించకపోవడం హేమమైన చర్యాని అభివర్ణించారు. గత మూడు నెలలుగా డబ్బులు చెల్లిస్తారా లేదా అని కూలీలు ప్రభుత్వాలపై పెదవి విరుస్తున్నారని తెలిపారు. జిల్లా యంత్రాంగం మరియు కలెక్టర్ చొరవ తీసుకొని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కూలీలకు డబ్బులు చెల్లించే విధంగా చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## మంజీరా నదిలో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

**కొల్చారం మండలం కోనాపూర్ వద్ద ఘటన**



కొల్చారం/ఆగస్టు26 (తెలంగాణ వాణి విలేకరి)

మెదక్ జిల్లా కొల్చారం మండలం, ఎనగండ్ల గ్రామానికి చెందిన యశబోయిన దుర్గేష్ (30) అనే వ్యక్తి మృతదేహం మంగళవారం కోనాపూర్ శివారులోని మంజీరా నదిలో లభ్యమైంది. వారం రోజుల క్రితం చేపల వేటకు వెళ్లి నదిలో గల్లంతైన దుర్గేష్ కోసం బంధువులు, గ్రామస్తులు గాలించినప్పటికీ అతని ఆచూకీ లభించలేదు.మంగళవారం ఉదయం కోనాపూర్ గ్రామానికి చెందిన రైతులు మంజీరా నది సమీపంలోని పొలాల వద్దకు వెళ్లినప్పుడు, గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం నీటిలో తేలుతూ కనిపించింది. వెంటనే వారు కొల్చారం పోలీసులకు సమాచారం అందించారు. గత వారం రోజులుగా గల్లంతైన దుర్గేష్ గురించి పోలీసులు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. వారు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని దుర్గేష్గా గుర్తించారు.మృతునికి భార్య శైలజ, ఇద్దరు కుమారులు, తల్లిదండ్రులు చంద్రయ్య, దుర్గమ్మ ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుని తండ్రి చంద్రయ్య ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్సై మొహమ్మద్ మోయుద్దీన్ కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## విఘ్నేశ్వరుని దయతో విఘ్నాలన్ని తొలగాలి పద్మా దేవేందర్ రెడ్డి



మెదక్:ఆగస్టు26(తెలంగాణ వాణి ప్రతినిది)

వినాయకుని దయతో ప్రజల కష్టాలన్నీ తొలగిపోవాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎమ్. పద్మా దేవేందర్ రెడ్డి ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా ఆమె జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.సకల కార్యాలకు ముందుగా పూజించే విఘ్నేశ్వరుడిని భక్తి శ్రద్ధలతో ఆరాధించాలని ఆమె కోరారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టితో చేసిన గణపతి విగ్రహాలనే పూజించాలని పిలుపునిచ్చారు."మట్టి గణపతే మహాగణపతి" అని ఆమె పేర్కొన్నారు.

## పుచ్చ గింజ మీద వినాయకుని ప్రతిమ



**వివిధ కళాఖండాలను తయారుచేసిన మైక్రో ఆర్టిస్ట్ కుసుమ లింగమూర్తి**

తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో,( ఆగస్టు 26 ) :

వరంగల్ కాశీబుగ్గ, సాయి గణేష్ కాలనీ కి చెందిన మైక్రో ఆర్టిస్ట్ కుసుమ లింగమూర్తి వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయకుడి మీద వున్న భక్తి తో పుచ్చ గింజ మీద వినాయకుని ప్రతిమను గీసి ఔరా అనిపించాడు.ఈయన గతంలోను, తెలంగాణ ఏర్పాటైన సమయంలో బియ్యపు గింజలతో తెలంగాణ ఆకారాన్ని,పల్లి,బియ్యపు గింజల మీద శ్రీరాముని బొమ్మను,శనగ పప్పు మీద వివేకానందుని బొమ్మను గీసి అందరినీ ఆకట్టుకున్నాడు.మును ముందు మరిన్ని కళాఖండాలను గీస్తానని చెప్పారు.ఈ సందర్భంగా కాలనీవాసులు,పుర ప్రముఖులు లింగమూర్తిని అభినందించారు.39 సెకండ్లలో వినాయకుడి చిత్రాన్ని గీసి,అందర్నీ ఆశ్చర్యపరచాడు.ఈ సందర్భంగా కుసుమ లింగమూర్తి మాట్లాడుతూ చిత్రకళ అంటే తనకు చాలా ఇష్టమని,దీని ద్వారా విద్యార్థులు ఏకగ్రత పెంచుకోవడానికి ఉపయోగపడుతుందని అన్నారు.ఇలా గీసినటువంటి చిత్రాలను చూసి గతంలో అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా అనేక అవార్డులు తీసుకున్నాని తెలిపారు.

## మట్టి విగ్రహాలను పూజించండి పర్యావరణ పరిరక్షణకు పాటుపడండి

**-చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి**



చౌటుప్పల్, ఆగస్టు 27 (తెలంగాణ వాణి విలేకరి)

లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో సుధా పిల్లల మరియు దంత వైద్యశాల డాక్టర్ అవ్వారి శ్రీనివాస ప్రసాద్, డాక్టర్ అవ్వారి నీరజ దేవి సౌజన్యంతో మంగళవారం ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం చౌటుప్పల పురపాలక కార్యాలయ ఆవరణంలో కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం వందల మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం ద్వారా చౌటుప్పల మున్సిపాలిటీలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడండి అని కోరారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ అధ్యక్షులు తిరందాస్ జగన్నాథ్, కార్యదర్శి ఎండి హతహర్ పాషా, కోశాధికారి సిలివేరు మంగయ్య, లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ పోలోజు శ్రీనివాస చారి, జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్, నాంపల్లి రమేష్, కొసనం రామ్ రెడ్డి, కాసుల వెంకటేశం, బొబ్బిల మురళి, కామిశెట్టి చంద్రశేఖర్, కామిశెట్టి భాస్కర్, వేముల నరసింహ, వనం రాజు, సురోజు సత్యనారాయణ చారి, చింతల ప్రభాకర్ రెడ్డి, దీప అనిల్, పోలోజు రాజు చారి, దాచేపల్లి శ్రీను, సంపూర్ణ చారి, తదితరులు పాల్గొనడం జరిగింది.



## జాతీయస్థాయి కుంగ్ ఫు కరాటే పోటీలలో చౌటుప్పల్ విద్యార్థుల ప్రతిభ

చౌటుప్పల్,ఆగస్టు 26 (తెలంగాణ వాణి విలేకరి)

హైదరాబాదులోని జీడిమెట్లలో టైగర్స్ కుంగ్ ఫు అకాడమీ వారి 26వ జాతీయస్థాయి కుంగ్ ఫు, కరాటే పోటీలు ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో అండర్ 12 స్పారింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ దినేష్ జ్ఞానేశ్వర్ కిట్టు, సిల్వర్ మెడల్స్ చేతన్ హిమాన్షు కైవసం చేసుకున్నారు.ఈ విద్యార్థులకు లెజెండరీ గ్రాండ్ మాస్టర్ వీరాచారి , గ్రాండ్ మాస్టర్ శివ కోటి, టైగర్స్ కుంగ్ ఫు రాష్ట్ర కార్యదర్శి మామిడాల శ్రీనివాస్ , చీఫ్ ఇన్స్ట్రక్టర్ శివ చేతుల మీదుగా మెడల్స్ స్వీకరించడం జరిగింది. విద్యార్థులకు అరుదైయిన శిక్షణ ఇచ్చి జాతీయ స్థాయి లో మెడల్ వచ్చే లాగా శిక్షణచ్చిన కోచ్ అనిల్ మాస్టర్స్ అందరు అభినందించారు.

## పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిది

**-ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి**



చౌటుప్పల్, ఆగస్టు 26 (తెలంగాణ వాణి విలేకరి)

స్థానిక చందనా పాఠశాలలో వినాయక చవితి సందర్భంగా గణేష్ చతుర్థి వేడుకలు మంగళవారం ముందస్తుగా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ,విద్యార్థులు రంగురంగుల, రకరకాల పర్యావరణ సహిత వినాయక ప్రతిమలను తయారు చేసుకొని తీసుకొని వచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి మాట్లాడుతూ పండుగ వెనుక అంతరార్థాన్ని పండుగ యొక్క ప్రాశస్త్యాన్ని వివరించారు. సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా ప్రతి పండుగను కుల మతాలకు అతీతంగా నిర్వహిస్తామని, పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిదని,మన వంతుగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయకులు వాడొద్దనీ, ఆ విగ్రహాలు నీటిలో కరగవు దానివల్ల చెరువులు, బావులలోని నీరు కలుషితమవుతాయి కాబట్టి మట్టి వినాయకులని పూజించాలని విద్యార్థుల చేత ఈ సందేశాన్ని పలువురికి తెలియజేయాలని కోరారు. పిల్లలు గణపతి మండపాలు ఏర్పాటు చేసి గణపతిని ప్రతిష్టించడం ద్వారా కార్యక్రమం నిర్వహించే శక్తి సామర్థ్యాలు తెలుసుకుంటారని, కార్యాచరణ మెలకువలు తెలుసుకుంటారనీ వాడవాడాలో అందరూ కలిసిమెలిసి బాధ్యతను పంచుకోవడం పెంపొందుతుందని తెలియజేశారు. పర్యావరణ సహితంగా పండుగలను జరుపుకోవాలని ప్లాస్టిక్ నిషేధించాలని తెలియజేశారు. తర్వాత ఈ కార్యక్రమంలో అందంగా ప్రతిమలు తయారుచేసిన విద్యార్థినులకు బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కే స్వప్న,పద్మ, అర్చన, జీ సప్న, జగదీశ్వరి, కవిత,లావణ్య, దీప తేజ, ఉష,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్



జూలూరుపాడు: ఆగస్టు 26 (తెలంగాణ వాణి ప్రతినిధి వీరు నాయక్):

వినాయక చవితి సందర్భంగా మండల వాసులకు ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలియజేసిన మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్. వర్షం పడుతున్న నేపథ్యంలో మండపాల వద్ద కరెంటు వైర్లు ,తీగలు లాంటి, చూసుకోవాలని చిన్న పిల్లలు తిరుగుతూ ఉంటారు కాబట్టి తగు జాగ్రత్తలను కమిటీ సభ్యులు తీసుకోవాలని కోరారు. పండగ వాతావరణం ఎవరికి చెడు వార్తను తీసుకురావద్దని సంతోషంగా నవరాత్రులు కూడా సుఖసంతోషాలతో జరుపుకోవాలని మరొక్కసారి మండల ప్రజలకు శుభాకాంక్షలను తెలియజేశారు.

## అనుమతు లేని నిర్మాణములపై కలెక్టర్ కు వినతిపత్రం అందజేత



చౌటుప్పల్,ఆగస్టు 26 (తెలంగాణ వాణి విలేకరి)

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కచ్చిర్ వద్ద నిర్మాణం చేస్తున్న బహుళ అంతస్తుల భవనానికి కమర్షియల్ పర్మిషన్, హాస్పిటల్ అనుమతి, పొల్యూషన్ ఎన్ఓసి, చుట్టుప్రక్కల ప్రజల నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ వంటి అన్ని అనుమతులు సక్రమంగా మంజూరు చేయబడ్డాయా అనే విషయంపై గ్రామ ప్రజల్లో సందేహం ఉన్నది. దానిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ గారికి ఓరగంటి గణేష్, పి.మల్లేశం వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ నిర్మాణం మసీదు మరియు శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయానికి అత్యంత సమీపంలో ఉంది. అంతేకాక ఈ కచ్చీర్ ప్రదేశం పూర్వం నుండి ఉత్సవాలు, ధార్మిక కార్యక్రమాలు మరియు గ్రామ సభలు, వివిధ పార్టీలకు చెందిన బహిరంగ సభలు నిర్వహించే వారు. ధీనికి పర్మిషన్ ఇవ్వడానికి ముందు ప్రజల అభిప్రాయాలు ప్రదేశ పరిస్థితులపై విచారణ జరగలేదని అనుమానం వ్యక్తం అవుతుంది. ఈ హాస్పిటల్ నిర్మాణం కారణంగా భవిష్యత్తులో రహదారి సమస్యలు మరియు దసరా, దీపావళి, మొహరం వంటి పండుగలను ఇక్కడే నిర్వహిస్తారు. వీటికి కూడా అనేక అడ్డంకులు వస్తాయని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. గ్రామ ప్రజలు వీటిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హాస్పిటల్ డాక్టర్ పై కొన్ని ఆరోపణలు ఉన్నట్లు పత్రిక ప్రతులను కూడా కలెక్టర్ కి ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం ప్రియాంక హాస్పిటల్ కొండూరు రోడ్డులో పూజిత హాస్పిటల్ లోకి మార్చడం జరిగింది. ఈ హాస్పిటల్ బిల్డింగ్ కు అన్ని రకాల పర్మిషన్లు ఉన్నాయా అని అనుమానం వ్యక్తం అవుతుంది. గతంలో పూజిత హాస్పిటల్ ను రెండుసార్లు సీజ్ చేయడం జరిగింది. ఈ హాస్పిటల్ లో నామమాత్రపు వసతులతో ప్రారంభించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని గర్భిణీలను తమ ప్రైవేట్ ఆసుపత్రికి రమ్మని చెప్పి అవసరం ఉన్నా లేకున్నా స్కానింగ్ రూ. 3500 వేలు వసూలు చేస్తున్నారు. అదేవిధంగా ల్యాబ్ టెస్టుల పేరుతో మరిన్ని పైసలు వసూలు చేస్తున్నారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాల నివారణ కోసం మా పేద మధ్యతరగతి ప్రజలు కలెక్టర్ వీటిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నాము.

## శ్రీ కొండపోచమ్మ తల్లి ఆలయం వద్ద వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



సిద్దిపేట జిల్లా (తెలంగాణ వాణి ప్రతినిధి) ఆగస్టు.26

సిద్దిపేట జిల్లా జగదేవ్ పూర్ మండలం తీగుల్ నర్సాపూర్ గ్రామం శ్రీ కొండపోచమ్మ ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం బీర్ల ఫౌండేషన్ సౌజన్యం తో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ప్రారంభించారు.ముందుగా కొండపోచమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ఆశీర్వచనం అందజేయగా ,ఆలయ అధికారులు ప్రసాదం అందజేసారు..అనంతరం వాటర్ ప్లాంట్ ని ప్రారంభించి వచ్చిన భక్తులకు మంచి నీటిని అందజేశారు. స్థానిక ప్రజాప్రతినిధులుబీర్ల అయిలయ్య అభిమానులు తదితరులు పాల్గొన్నారు

Printed. Published and 0wndn by: JERIPOTHULA SAMPATH,PRINTED AT SRI BALAJI, H.NO: 4-485, TILAK ROAD, DIST: KARIMNAGAR-505 001( TELANGANA) PUBLISHED AT H.NO: 3-6-307, SUBHASH NAGAR, KARIMNAGAR, MDL, DIST: KARIMANAGR-505 001(T.S), EDITOR: JARIPOTHULA SAMPATH ,RNI,NO.APTEL/2012/53127 CELL:9912758107 Email:telanganavani1@gmail.com